| ,, I. Sambasivarao. Samasthanam Forest Supdt., | ,, | ... | 10 | 0 | 0 |
| ,, N. Ranganadham Pantulu, Fort, | ,, | ... | 10 | 0 | 0 |
| ,, N. Varahalu Das, Asst. Vocal Professor, M. R. Music College, | ,, | ... | 8 | 0 | 0 |
| Srimati Susila Sisters | | ... | 6 | 0 | 0 |
| Collections from Music Competitors | | ... | 9 | 0 | 0 |
| Sri M. Apparao, IV B.Sc., Vizianagaram | | ... | 5 | 0 | 0 |
| ,, Valli Suryanarayana Naidu, Chicacole | | ... | 5 | 0 | 0 |
| ,, A. Gunnaya Gupta, Vizianagaram | | ... | 5 | 0 | 0 |
| ,, B. Misro, Violin Student, M. R. Music College, | ,, | ... | 5 | 0 | 0 |
| ,, D. Kesavarao, Clerk, M. R. Music College, | ,, | ... | 5 | 0 | 0 |
| ,, Pydi Ramarao, Violin Student | ,, | ... | 5 | 0 | 0 |

| | | | Rs. | A. | P. |
|---|---|---|---|---|---|
| Sri N. R. Raghunadha Chariar, Lecturer, M. R College, Vizianagaram | | | 5 | 0 | 0 |
| ,, G. V. Ramachandraraju | ,, | ... | 5 | 0 | 0 |
| ,, P. C. Rangaraju | ,, | ... | 5 | 0 | 0 |
| ,, V. Dalayya | ,, | ... | 5 | 0 | 0 |
| ,, Chekka Narasimhamurty | ,, | ... | 5 | 0 | 0 |
| ,, Arcot Kesavarao, Violin Student, | ,, | ... | 5 | 0 | 0 |
| ,, G. Raja Gopalarao, Imperial Bank, Vizianagaram | | ... | 5 | 0 | 0 |
| ,, V. Tirumalarao, | ,, | ... | 5 | 0 | 0 |
| ,, C. V. Subbarao, | ,, | ... | 5 | 0 | 0 |
| ,, N, Ramakrishnarao | ,, | ... | 5 | 0 | 0 |
| ,, Pentapati Satyanaraynna, Merchant | ,, | ... | 5 | 0 | 0 |
| ,, M. Kodandaramayya, Imperial Bank | ,, | ... | 5 | 0 | 0 |
| ,, Ch. Subbarao, Parla | ,, | ... | 5 | 0 | 0 |
| ,, Gogula Ramanayya, Kaspa, | ,, | ... | 5 | 0 | 0 |
| ,, G. Venugopalarao, | ,, | ... | 5 | 0 | 0 |
| ,, J. Kameswararo, Violin Student, | ,, | ... | 5 | 0 | 0 |
| ,, N. Rukmeswarasastry, Veena Student | ,, | ... | 5 | 0 | 0 |
| Dr. A. Jayaram, M. R. Veternary Hospital | ,, | ... | 5 | 0 | 0 |
| Sri Ch. Hanumantharao. Lanka Street, | ,, | ... | 5 | 0 | 0 |
| ,, Akshintala Satyanarayana, | ,, | ... | 5 | 0 | 0 |
| ,, Raghunadha Raju, Denkada | ,, | ... | 5 | 0 | 0 |
| ,, Ramarao, Khaddar Stores, Kaspa, | ,, | ... | 5 | 0 | 0 |
| ,, Ramgulam Gupta, Merchant, | ,, | ... | 5 | 0 | 0 |
| ,, Kagita S. Ramulu, | ,, | ... | 5 | 0 | 0 |
| ,, Visram Premji, Kalyan Ice Factory | ,, | ... | 5 | 0 | 0 |
| ,, A. V. Narasimharaju, | ,, | ... | 5 | 0 | 0 |
| ,, V. Lakshmipati Raju, | ,, | ... | 5 | 0 | 0 |
| ,, G. Subrahmanyam, M. R. High Scoool, | ,, | ... | 5 | 0 | 0 |
| Dr. M. Satyanarayana, | ,, | ... | 5 | 0 | 0 |
| Sri B. R. Rajeswararao, | ,, | ... | 5 | 0 | 0 |
| ,, M. C. Sanyasilingam, Cloth Merchant, | ,, | ... | 5 | 0 | 0 |
| ,, A. Somasekhar Rao, Head-master, B. H. School, Parvatipur | | ... | 5 | 0 | 0 |
| ,, Mani, Proprietor, Malabar Hotel, | Vizianagaram | ... | 5 | 0 | 0 |
| ,, Ramarao, Prop. Udipi Hotel, | ,, | ... | 5 | 0 | 0 |
| ;, A. Jagannadhaswamy, Veena Student, | ,, | ... | 5 | 0 | 0 |
| Messrs. Nagulukonda & Sons., Merchants, | ,, | ... | 5 | 0 | 0 |
| Prop. Gowri Sankar Coffee Hotel, | ,, | ... | 5 | 0 | 0 |
| Prop. Dwaraka Bhavan Coffee Hotel; | ,, | ... | 5 | 0 | 0 |

| | | | Rs. | A. | P. |
|---|---|---|---|---|---|
| Sri Vudata Apparao, Merchant, Kaspa, | Vizianagaram | ... | 5 | 0 | 0 |
| ,, Vasa Jagannadham, Violinist, | ,, | ... | 5 | 0 | 0 |
| ,, Ch. Lakshmayya, Velagavalasa, | ,, | ... | 5 | 0 | 0 |
| ,, K. Ramamohanarao, Lecturer, M. R. College, | ,, | ... | 5 | 0 | 0 |
| ,, A. Lakshmanarao, ,, | ,, | ... | 5 | 0 | 0 |
| ,, D. N. Das Gupta, ,, | ,, | ... | 5 | 0 | 0 |
| ,, M. Sriramurthy, ,, | ,, | ... | 5 | 0 | 0 |
| ,, M. V. Narasimhaswami ,, | ,, | ... | 5 | 0 | 0 |
| ,, D. Bhagavanlu, ,, | ,, | ... | 5 | 0 | 0 |
| ,, V. Hanumantharao, ,, | ,, | ... | 5 | 0 | 0 |
| ,, K. Virabhadrarao, ,, | ,, | ... | 5 | 0 | 0 |
| ,, N. S. R. Sarma, M. R. H. School, | ,, | ... | 5 | 0 | 0 |
| ,, T. V. L. Narasimham, ,, | ,, | ... | 5 | 0 | 0 |
| ,, N. Suryanarayana ,, | ,, | ... | 5 | 0 | 0 |
| ,, A. Jogarao, Music Teacher, | ,, | ... | 5 | 0 | 0 |
| ,, G. S. Raghuviran, Violinist, Madura | | ... | 5 | 0 | 0 |
| ,, V. Subbarao, Violin Student, | ,, | ... | 5 | 0 | 0 |
| ,, K. Ramarao, Vainika, Yellamanchili | | ... | 5 | 0 | 0 |
| ,, K. Mohanavarma, Artist, | ,, | ... | 5 | 0 | 0 |
| ,, T. Kurmachari, | ,, | ... | 5 | 0 | 0 |
| Dr. N. Ramamurty, Lakkavarapukota | | ... | 5 | 0 | 0 |
| Sri T. P. Ramanujaswamy, | Ramatirtham | ... | 5 | 0 | 0 |
| ,, M. A. V. Raghavacharyulu | ,, | ... | 5 | 0 | 0 |
| ,, K. Appalachari, | ,, | ... | 5 | 0 | 0 |
| ,, N. K. G. S. Bhashyakacharyulu | ,, | ... | 5 | 0 | 0 |
| ,, S. K. Tirumalacharyulu | ,, | ... | 5 | 0 | 0 |
| ,, K. Ramaswamy | ,, | ... | 5 | 0 | 0 |
| ,, N. K. Sarma, Rtd. Forest Officer, | Vizianagaram | ... | 5 | 0 | 0 |
| ,, B. Rangayya, Violin Student, | ,, | ... | 5 | 0 | 0 |
| ,, S. Purushottam | ,, | ... | 5 | 0 | 0 |
| ,, Dwaraka Subrahmanya Sastry, | ,, | ... | 5 | 0 | 0 |
| ,, M. Chinna | ,, | ... | 5 | 0 | 0 |
| Sri N. Raghava, Violin Student, | ,, | ... | 5 | 0 | 0 |
| Dr. T. Venkatarao Naidu, | ,, | ... | 5 | 0 | 0 |
| Sri M. V. Ramadas, | ,, | ... | 5 | 0 | 0 |
| ,, B. Chinnayya, | ,, | ... | 5 | 0 | 0 |
| ,, R. Subbarao, Veena Student, | ,, | ... | 5 | 0 | 0 |
| ,, N. Suryanarayana, Instructor, Faculty of Commerce | ,, | ... | 5 | 0 | 0 |

| | | | Rs. | A. | P. |
|---|---|---|---|---|---|
| Sri V. Venkatarao, Lecturer, M. R. College, | Vizianagaram | ... | 5 | 0 | 0 |
| „ V. Lingamurty, „ | „ | ... | 5 | 0 | 0 |
| „ P. Vasudevarao, | „ | ... | 5 | 0 | 0 |
| „ Y. S. R. Venkatarao, Vakil, | „ | ... | 5 | 0 | 0 |
| „ V. Brahmajirao, „ | „ | ... | 5 | 0 | 0 |
| „ V. Ramulu, | „ | ... | 5 | 0 | 0 |
| „ Subbarao, | „ | ... | 5 | 0 | 0 |
| Srimati Kamala Lakshmi, | „ | ... | 5 | 0 | 0 |
| Sri A. Chinnamma, | „ | ... | 5 | 0 | 0 |
| „ K. Venkateswarlu, | „ | ... | 5 | 0 | 0 |
| „ P. K. V. Raghavacharyulu, | „ | ... | 5 | 0 | 0 |
| „ K. Anjaneyulu, Music Teacher, | „ | ... | 5 | 0 | 0 |
| „ G. Seshayya Chetti, Merchant, | „ | ... | 5 | 0 | 0 |
| OTHER COLLECTIONS : | | ... | 100 | 8 | 2 |
| | Total Income | ... | 9,244 | 7 | 6 |

Two gold medals were presented by Sri Vobbilisetti Suryanarayana, Ravi Stores, Vizianagaram. They were awarded to Sri Chaganti Gangababu and Sri Marella Kesavarao, two well-known old students of the College. One silver cup by Sri Akasapu Ayyappa, Cloth Merchant, Vizianagaram and two silver medals by Sri Pusapathi Sita Ramachandra Raju of Denkada were presented to some students of the College who were winners in the competitions held in connection with the Celebrations.

## EXPENDITURE

| | | Rs. | A. | P. | | Rs. | A. | P. |
|---|---|---|---|---|---|---|---|---|
| 1. Advertisement Charges. | | | | | | | | |
| "Andhra Patrika" | ... | 27 | 0 | 0 | | | | |
| "The Hindu" | ... | 23 | 7 | 0 | | | | |
| "The Indian Express" | ... | 12 | 0 | 0 | | | | |
| Total | ... | | | | ... | 62 | 7 | 0 |
| 2. (a) Music Performances. | | | | | | | | |
| Ustad Bismilla Khan and Party of Benares (Shanai) | ... | 1,365 | 0 | 0 | | | | |
| Sri Chembai Vaidyanatha Bhagavatar (Vocal) | ... | 650 | 0 | 0 | | | | |
| Sri Kalpati Ramanathan of Madras (Mridangam) | ... | 200 | 0 | 0 | | | | |
| Sri Alangudi Ramachandran (Ghatam) | ... | 101 | 0 | 0 | | | | |

| | Rs. | A. | P. | Rs. | A. | P. |
|---|---|---|---|---|---|---|
| (*b*) Dance Performance. | | | | | | |
| Sri Dayal Saran of Berhampur ... | 88 | 7 | 6 | | | |
| Total ... | | | | ... 2,404 | 7 | 6 |
| 3. Two Portraits. | | | | ... 1,013 | 8 | 9 |
| 4. Casket. | | | | ... 350 | 0 | 0 |
| 5. (*a*) Gold Medals awarded to | | | | | | |
| (i) Sri Dwaram Narasingarao (Violinist) ... | 116 | 0 | 0 | | | |
| (ii) Sri Kolanka Venkataraju (Mridangam) ... | 65 | 0 | 0 | | | |
| (iii) Sri Dayal Saran (Dancer) ... | 99 | 0 | 0 | | | |
| (iv) Sri G. S. Raju (Casket Maker) ... | 50 | 0 | 0 | | | |
| (*b*) Prizes awarded to competitors in Music... | 175 | 0 | 0 | | | |
| Total ... | | | | ... 505 | 0 | 0 |
| 6. Local Conveyance charges, Train charges and other charges for guests | | | | 420 | 14 | 7 |
| 7. Pandal, Decorations, Garlands, Lights, *etc.*, | | | | ... 374 | 3 | 3 |
| 8. Stationery, Postage, Paper and Printing charges | | | | ... 101 | 8 | 0 |
| 9. Tea-party on 22—11—1945 | | | | ... 86 | 0 | 0 |
| 10. Photos | | | | ... 61 | 0 | 0 |
| 11. Mike charges | | | | ... 25 | 6 | 0 |
| 12. Miscellaneous expenses | | | | ... 161 | 1 | 0 |
| Total Expenditure ... | | | | 5,565 | 8 | 1 |
| Total Income on 12—12—1945 | | | | ... 9,244 | 7 | 6 |
| Total Expenses on 12—12—1945 | | | | ... 5,565 | 8 | 1 |
| Balance ... | | | | 3,678 | 15 | 5 |
| The amount is invested as follows: | | | | | | |
| F. D. I | | | | ... 1,500 | 0 | 0 |
| F. D. II | | | | ... 1,500 | 0 | 0 |
| In Current Account in the Vizianagaram Co-operative Bank... | | | | 657 | 7 | 6 |
| Cash in hand | | | | 21 | 7 | 11 |
| Total ... | | | | 3,678 | 15 | 5 |
| Amounts collected subsequent to 12—12—1945:— | | | | | | |
| Dewan Bahadur Sri D. Sriramasastry, Vizagapatam | | | | ... 100 | 0 | 0 |
| Sri Gowtami Vidya Pitham, Rajahmundry | | | | ... 50 | 0 | 0 |

Winners in the music competitions held between old and presen students of the Maharajah's Music College, and amateurs on 19th, 20tn & 21st November 1945.

| OLD STUDENTS | | Boys | Girls |
|---|---|---|---|
| Vocal | I Prize | Sri Nedunuri Krishnamurty | — |
| | II ,, | ,, O. S. Chendrasekharaiah | |
| Veena | I Prize | ,, O. S. Chendrasekharaiah | — |
| | II ,, | ,, Ramavarapu Subbarao | |
| Violin | I Prize | ,, Marella Kesavarao | — |
| | II ,, | ,, Nedunuri Krishnamurty | |
| | | Chaganti Gangababu | |
| PRESENT STUDENTS & AMATEURS | | | |
| Vocal | I Prize | ,, Karra Umamaheswararao | Kumari Dwaram Alamelu Manga Thayaru |
| | II ,, | ,, S. G. Palanivelu | ,, Koka Satyavati |
| | | Kameswararao Jyosyula | ,, Devarakonda Suryabai |
| | | Ramamurty Dharmapuri | ,, Jonnalagadda Annapurna |
| | | | Vinjamuri Lakshmi |
| Veena | I Prize | ,, Kavirayuni Jogarao | ,, Koka Satyavati |
| | II ,, | ,, Nadiminti Rukmeswara-sastri | ,, Gobburi Rama-sundari |
| Violin | I Prize | ,, G. S. Raghuveeran | ,, Devarakonda Suryabai |
| | II ,, | ,, Bommaganti Subrahmanyam | ,, Jonnalagadda Annapurna |
| | | Jyosyula Kameswararao | ,, Gumuluri Venkata Ramanamma |
| | | Venkatareddi | |
| | | Yendamuri Ramarao | |

A silver medal was awarded to Sri Bhuvaneswara Misro, Violin student of the College for having scored top-most marks in the annual examinations of the College.



JUBILEE VOLUNTEERS AND DONORS

# శ్రీ మహారాజావారి సంగీతకళాశాల

## విజయనగరము

### రజతోత్సవ సార్వభౌమ

## సంపుటము

**19, 20, 21 నవంబరు 1945**

త్రిలింగ దేశ గర్భితంబైన కళింగరాజ్యమునకు విజయనగరము పురాతనమైన రాజధాని.

ఈ సంస్థానము: స్వతంత్రరాజ్య దృష్ట్యాగాక జమీందారీ పద్ధతిలో చెప్పవలసి వచ్చినప్పుడు—ఆసేతు శీతాచలమధ్యమందున్న హిందూదేశపు జమీందారీలన్నిటిలోను ఇదియే చారిత్రకముగా మొదటిది—వైశాల్యముగాఁ బెద్దది-రాఁబడిలోను గొప్పది. ఈ సంస్థాన రాజపరంపరలో శౌర్యధురంధరులు—విద్యాధురీణులుగా నెల్లరు విఖ్యాతి వడసిరి. 1759 నాఁటి శ్రీమదానంద గజపతీంద్రులవారు ఉత్తర సర్కారు లేలుచున్న ఫ్రెంచివారిం దఱిమివైచి—భారత సామ్రాజ్య ప్రాతిపదికగా బ్రిటిషు పతాకమును నెలకొల్పిరి. తదనంతర చరిత్రమున పద్మనాభయుద్ధము 1794 సంవత్సరమునందు ఐనపిమ్మట విజయనగర సంస్థానాధీశ్వరులలో శ్రీనారాయణ గజపతి మహాప్రభువువారు 1826 లో శ్రీ విజయరామ గజపతి అను సుపుత్రరత్నమునకు జనకులగుటయు 1827 లో వారు కాశీకి విజయంచేయుటయుఁ దటస్థించినది. బనారసు చెంగట చంద్రావతీ రాజ్యపాలకులగు శ్రీ మహారాజా ఫికూసింగు బహద్దరువారి సుపుత్రిక—శ్రీ అలకరాజేశ్వరి 1844 లో ఈమెకు వివాహము ఐనది. 1832 ఆపె జననము. ఈయలకరాజేశ్వరీదేవి—శ్రీ పూసపాటి సంస్థానభాగ్య రేఖగాఁ జెప్పఁదగిన యాపె. తమభర్తగారితో (శ్రీ విజయరామ గజపతి. కే. సి. యస్. ఐ వారితో) 1848 లో ఆపె విజయనగరముకోటకు విజయంచేసి పట్టమహిషి ఐనారు. అదిమొదలుగా విజయనగరపు సంస్థానాదాయము ఇనుమడించినది. పద్మనాభ యుద్ధము జరిగిన 1794 మొదలుగా ఇంచుమించు ఏఁబదిసంవత్సరములుగా లేని ఐశ్వర్య విలాసములు విజయనగరపుకోటలో మూర్తీభవించి తాండవింపఁజొచ్చినవి. రాజవంశ జాలం దఱిలో మిన్నయైన విష్ణుకుండిన మాధవవర్మ (4 శతాబ్ది) మొదలుకొని వేయిఏళ్లకు స్థానభూతులుగ శ్రీ పూసపాటులు ఆంధ్ర క్షత్రియులలోఁ జతుర్గోత్ర వందనీయత వడసిరి

సనాతన శిష్టాచారమర్యాదలకు సాక్షిభూతులైరి. రాజమర్యాదలన్నియు ఆంధ్రపద్ధతిలో వారియెడల మూర్తీభవించియుండఁగా బంగారునకుఁ బరిమళ మబ్బినట్లుగా 1848 మొదలు కొన్ని ఉత్తరదేశపు సంగీతాది రాగభోగము లిక్కడ సమ్మేళన మందినవి. శ్రీ విజయనగరపుఁ గోట—శ్రీ అలకమహారాజేశ్వరీ శ్రీ విజయరామ గజపతి కే. సి. యస్. ఐ వారల సింహాసన స్థితినెనసినది లగాయతు ఈ ప్రదేశము ఔత్తరాహ—దాక్షిణాత్య సంగీత సంప్రదాయములు రెండింటికిని గూడలిస్థానము కాఁజొచ్చినది. విజయనగర సంస్థాన చరిత్రమునందు స్వర్ణఘట్ట మనిపింపఁదగి ఈ మహారాజ దంపతులు తాము బనారసునుండి ఇక్కడికి విజయం చేయునప్పుడు అక్కడనుండి ఔత్తరాహిక గాయకబృందమును బిరుదు నగార్చితోకూడ తమతో రావించిరి. ద్రావిడాంధ్రగాయకులను సంస్థానమునందు సమ్మానింపఁ జొచ్చిరి. ఈరీతి హేతువులచే కళింగవిజయనగరము ఉత్తరదక్షిణ భాణీలుగల సంగీతమునకు ఒక శతాబ్దిగాఁ బ్రసిద్ధిలో నున్నది. ఈ మహారాజ దంపతులయొక్క ద్వితీయ పుత్రరత్నమగు శ్రీ శ్రీ శ్రీమదానంద గజపతీంద్ర—జీ. సి. ఐ. యి వారు ఒక అర్ధశతాబ్దమంతకాలము 1897 దనుక నిరంతర విద్వద్గోష్ఠి నుండినవారు. సంస్కృతాంధ్రములు ఈరీతి ఉభయభాషా పాండిత్యమేగాక ఉర్దూ- లాటిన్- ఫ్రెంచి- ఆంగ్లాది బహుభాషా సాహచర్యము, ఉత్తర ద్రవిడసంప్రదాయ గానమందేగాక 48 మందిగల ఇటాలియన్ బ్యాండుసెట్టుతోను- 12 మందిగల సునాయిటకోరా బిరుదనగార్చితోను ఉభయసంధ్యలు గడిపిన చతుష్షష్టి కళావేది—ఆవిద్వత్ప్రభువు. వారికాలమున గురురాయాచారి కుటుంబము, రంగుడుసర్వప్ప, కలిగొట్ల కామరాజు, గుమ్మలూరి వేంకటశాస్త్రి, దూర్వాసుల సూర్యనారాయణ సోమయాజి, ముక్కామల సుబ్బారాయఁడు, పప్పు వెంకన్న, మాబతుఖాను, మన్వరుఖాను ఇట్టి సుప్రసిద్ధ విద్వత్సంప్రదాయజ్ఞులెందఱో పోషింపఁబడుచుండిరి. అప్పటిలోనే తచ్చూరి సింగరాచార్య సోదరులచేత సంపాదితమైయున్న యావత్కర్ణాటక సంగీతవాఙ్మయము సహస్రము చెల్లఁగా సహస్రమన్న ఖర్చుమీఁద పదునాఱుసార్లు ముద్రణశ్రద్ధతో శ్రీమదానంద గజపతీంద్రుల వారివలనఁ బరిరక్షితమైనది. ఇట్లే ఋగ్వేద ముద్రణము, ఫార్సీ నిఘంటు ముద్రణము, ధర్మశాస్త్ర జ్యోతిశ్శాస్త్ర పౌరాణిక గ్రంథముద్రణము, వాచస్పత్యమువంటి మహోన్నత సంస్కృతకోశ ముద్రణము ఇట్టి వెన్ని మహోత్కృష్టకార్యములను అమ్మహాప్రభువువారు చేఁబట్టి ముగించి కీర్తికాయులైనారు - వారియనంతరంబ శ్రీ శ్రీ శ్రీమదలకరాజేశ్వరీ మహారాజ్ఞీవారిచే సంస్థాన ప్రభువులుగా సుప్రతిష్ఠితులైన శ్రీ శ్రీ శ్రీ విజయరామ గజపతి మహాప్రభువువారు 1919 సంవత్సరము ఫిబ్రవరి 5 తేదిన ఈ సంగీత కళాశాలను సుస్థాపించిరి. వీణా, వాయులీన, మృదంగ—భరతనాట్యపుఁ దరగతులు, సానాయి, డోలుతరగతులతోను ఈ కళాశాల ఆరంభము సేయఁబడినది- నేఁటికి నీ సంస్థ దినదిన ప్రవర్ధమానముగఁ దనర్చునట్లు సంస్థానాధీశ్వరులు సంగీత వివిధశాఖావ్యాప్తిఁ దనరఁ బోషించుచున్నారు. తత్పోషణంపుఁగల్మి నీసంగీత కళాశాల ఇఱువదియైదు సంవత్సరములకుఁ బైబడి రజతోత్సవసందర్భమునం జెన్నల

రారినది. ఈరజతోత్సవకాలమునాటి కీసంస్థకుఁ ప్రిన్సిపాలుగా సంగీతకళానిధీత్యాది బహుబిరుదావళీ విరాజమానులగు శ్రీ ద్వారం వేంకటస్వామినాయఁడుగారు కార్యభార ధూర్వహు లయి కీర్తనీయు లగుచున్నారు. వీరియాధిపత్యమునకు వచ్చినదిమొదలుగా నీసంగీతకళాశాల సర్వాంగసౌష్ఠవోపేతము కాఁజొచ్చినది. ఈ యంశము నేఁటి సంస్థానాధీశ్వరులుగా నున్న శ్రీ శ్రీ శ్రీ విజయరామగజపతి—మహాప్రభువువారిచే ఈరజతోత్సవ ప్రారంభఘట్టమునం దిట్లు ప్రసంగాయమానమైనది.

"I have not yet discussed the details with Professor Naidu, our able Principal, who has shed his glory upon this institution, and has done more than any singleman in the life of this institution"—10-11-1945.

ఇట్లభినందనీయపద్ధతిలో శ్రీవేంకటస్వామినాయఁడుగారు సంగీతకళాశాలను నడపుచుండఁగా ఈ సంస్థకు రజతోత్సవము తలపెట్టఁబడినందున ఈ యుత్సవమునకుఁ బూర్వరంగముగా ఈ క్రిందిరీతి ప్రకటనము సేయఁబడినది.

"ఆంధ్రదేశమునకు ఈసంగీతకళాశాల యొక్కటేయని సర్వజనవిదితము. ఇయ్యది హీజ్ హైనస్ మహారాజా శ్రీవిజయరామగజపతి రాజ్ మన్యసుల్తాను బహాదూరువారిచే సంగీతమును విద్యార్థుల కుచితముగా నేర్పుటకొఱకై 5-2-1919 సంవత్సరమున స్థాపింపబడి, హీజ్ హైనస్ మహారాజా శ్రీ అలకనారాయణ గజపతి రాజ్ మన్యసుల్తాను బహదూరు వారిచే మిక్కిలి యభివృద్ధి పొందింపబడి నేడు గౌరవనీయమగు కోర్టు ఆఫ్ వార్డ్సువారి సంరక్షణక్రింద మిగుల నుచ్ఛస్థితిలో నలరారుచున్నది.

ఇయ్యది గడచిన 25వత్సరములలో కీర్తిశేషులగు శ్రీ ఆదిభట్ల నారాయణదాసుగారి యాజమాన్యమునను, పిమ్మట నేటి దనుక శ్రీ ద్వారం వెంకటస్వామినాయుడుగారి యాజయాన్యమునను దినదినాభివృద్ధిగాంచి విరాజిల్లుచున్నది. ఇది తనయొక్క పేరు ప్రఖ్యాతులను నిల్పుచు ఆంధ్రదేశమునకే కాక భారతదేశమునకెల్ల సంగీతమం దాసక్తి గల్గించెడి సంగీతవిద్వాంసుల పెక్కుమందిని తయారు గావించినదని చెప్పుట అతిశయోక్తి కాదు.

చాలకాలమునుండి దేశమునకు అనన్యసామాన్యమగు సేవచేయుచుండిన యిట్టి సంస్థకు తగురీతిని రజతోత్సవ మొనర్చి గౌరవించుట ఆంధ్రులకేకాక సంగీతాభిమానులెల్లరకు విధియైయున్నది. అట్టిరజతోత్సవము 1945 సంవత్సరము మార్చిమాసములో జరిపించ దలంచితిమి. విద్యార్థులకు సంగీతమం దభిరుచి గల్గించుటకొఱకై కొన్నిస్కాలరు షిప్పులను, మెడల్సును బహూకరించుటకును, వీరికి సంగీతమం దధికముగు నేర్పులవడుట కొఱకై దేశమునగల ప్రఖ్యాతవిద్వాంసుల రప్పించి సభల జరిపించుటకును ఒకనిధి రజతోత్సవనిధి యనుపేరుతో నేర్పాటుచేయ దలంచితిమి.

కావున సంగీత పోషకులును, తత్కళాభిమానులును తగినరీతిని భూరివిరాళముల నిచ్చి యిట్టినిధి నేర్పఱచి యీయుత్సవము జయప్రదముగా జరిపించుటకు మేము వారిని మనఃపూర్వకముగా ప్రార్థించుచున్నాము.

ఇట్లు

కె. ఆర్. సుబ్రహ్మణ్యం. యమ్. ఏ. పి. హెచ్. డి. ప్రిన్సిపాల్, మహారాజా కాలేజి (అధ్యక్షుడు)

న్యాపతి. రంగనాథం, బి. ఏ., (ఉపాధ్యక్షుడు)
ద్వారం వెంకటస్వామినాయుడు, ప్రిన్సిపాల్, మహారాజా సంగీతకళాశాల, (కార్యదర్శి)
తి॥ నరసింహాచారి, ఎమ్. ఏ. ఎల్. టి, ప్రిన్సిపాల్, మహారాజా సంస్కృతకళాశాల.
వసంతరావు బ్రహ్మాజీరావు. బి. ఏ. బి. ఎల్,
గుండాల బదరీనారాయణమూర్తి, బి. ఏ, ఎల్. ఎల్. బి.
యనమండ్ర వెంకట రమణమూర్తి బి. ఏ. ఎం. బి. బి. ఎస్.
జి. పల్లంరాజు. బి. ఏ. ఏజంటు, ఆంధ్రాబ్యాంకు లిమిటెడ్.
పువ్వాడ సత్యన్నారాయణ మూర్తి, మర్చెంటు.
బి. పి. కేడియా, నగర్‌మల్ మదనగోపాల్, ,,
జి. మహాలింగం, టాటా ఐరన్ అండ్ స్టీల్ వర్క్సు.

విజయనగరం,
25-1-1945.

ఏవంవిధవిజ్ఞప్తితో ఈ కార్యనిర్వాహకులు ఎక్కువపూనికమెయిఁ బ్రయత్నించిన మీఁదట ది 19 నవంబరు 1945 తేది సోమవారండుదయము గం. 8-30 లకు రజతోత్సవము సుముహూర్త మందినది. ఇందులకు సంగీతకళాశాలయొక్క దక్షిణావరణ మంతయు నిండిన ఒకపెద్దపందిలి నిర్మింపఁబడినది. ఆపందిరి సంగీతకళాశాలయొక్క దక్షిణపువసారాకు అభిముఖమైనట్టి ఎత్తయిన గోపురద్వారములో నొప్పారినది. ఆసభాద్వారమునుండి ఇరువదిగజము లంతదూరమునందు సభావేదిక యమర్పఁబడినది. సభావేదికయొక్క ఉభయపార్శ్వములందును ముసుఁగుతో ఆచ్ఛాదింపఁబడిన రెండు పెద్ద చిత్రలేఖకపటములు చూపట్టుచున్నవి. సభావేదిక—యమునానదివంటి యేదేని ఒక పెద్దజలాశయము ఒడ్డునఁగానీ నిర్మితమైనదో యని తోఁచునట్టి లీలతో నేలనుండి దక్షిణపుదిశ యంతటను పందిరియెత్తును నీలంపు జవనికయొక్కటి వ్రేలాడఁగట్టఁబడినది. ఆపందిలియందంతటను చేయఁబడిన ముస్తీబుపనికి ఈ నీలంపుతెర గభీరమయిన సొబగుఁ దెచ్చినది. సభాద్వారమునందలి యెత్తయిన గోపురమునందు 1858 మొదలుగా ఎక్కువవాడుకలోఁ బెట్టఁబడియున్నట్టి—



STAFF AND STUDENTS IN 1945-46

E V E R L O Y A L

అను విజయనగరసంస్థానపు MOTTO వాక్యము—జిలుగుపనిలో చిత్రింపఁబడి కళాశాలయొక్క ప్రాక్పశ్చిమరథ్యలవెంబడిఁ బోవు ప్రతిపాంథుని ఆకర్షింపఁజొచ్చినది: ఆయతోర సమీపస్థములుగానే చిత్రింపఁబడి యొండొంటి కభిముఖములుగాఁ దుండము లెత్తిన గజద్వయప్రతిమలు విజయనగర సంస్థానాధీశ్వరుల గజపతిబిరుదమును దలపించుచున్నవి. జుల్ఫికరుజెండా మున్నగు పతాకచతుష్టయము సంస్థానాధీశ్వరులలోని తొల్లింటి వీరాధివీరుల యుదంతము లెఱింగినవారిచే అది శ్రీపూసపాటివారి చతుర్దిగ్విజయ చిహ్నము సుమా యని గుసగుసలు చేయింపదొడఁగినది. ఈరీతి సింహద్వారమును గడచి లోనికరిగి సభావేదికను దిలకింపఁగా అచ్చట పుస్తక—వీణాపల్లవపాణియైన వాణియే మూర్తీభవించియున్నదో అనిపించునట్టి పెద్దచిత్రలేఖన మొండు ప్రత్యక్షపడుచున్నది. సభామంటపమంతయు 8 గంటలగుసరికి విద్వద్బృంద మనఁదగిన పురుషవర్యులతో విదుషీమణు లయియున్న యువతీశ్రేణితోను కిటకిటలాడుచున్నది. సభాప్రారంభసమయ సంరంభాయమాన వేగాతిరేకముతో నత్తఱిని అచ్చటకు రజతోత్సవసమ్మాన సంఘాధ్యక్షు లయిన శ్రీ. కె. ఆర్. సుబ్రహ్మణ్యన్ యం. ఏ. గారు వేదికను సమీపించిరి. సభామంటపమం దెల్లకడల ఎంతో చుఱుకుదనముగల్గి కార్యలీలల నభినయించు వాలంటీరుదళములు సందడిచేయుచుండినవి. ఇదే సంగీతకళాశాలయొక్క రజతోత్సవారంభ సందర్భ సంరంభమని సభామంటపమున కేతెంచిన ఆబాలవృద్ధము దెలిసికోఁగలుగునట్లు అచ్చో నొకచోట ధగద్ధగాయమానముగా జిలుగుసేఁత సేయఁబడిన యట్టి.

**Maharajah's Music College - Silver Jubilee.**

**1945**

అనువాక్యము నందలి పెద్దపెద్ద యక్కరములు ప్రతివారిదృక్పథంబున బ్రతిబింబితములయి కనులకు మిఱుమిట్లుగొల్పుచున్నవి. ఆసభామంటపము చతురశ్రాకృతి గలది. ఒక్కొకవరుసకు ఆఱేసికంబములచొప్పున ఆఱువరుసలు గల స్తంభశ్రేణితో విరాజిల్లునట్లుగ నిర్మితమైనది. అంత పెద్దపందిలి నిర్మించినప్పటికినిగూడ సభికులపట్ల గొప్పసమ్మర్దమే యేర్పడినది. ఐనను ఎంతటిసమ్మర్ద మేర్పడనీ—ప్రకృతి వాయువీచికలయొక్క రొక్కుమ్మడి—అప్రయత్నముగా లభించు విశాలరామణీయకస్థలంబునం దీపందిరి నిర్మింపఁబడుటచే ఉత్సాహభరితులయిన సభ్యవరులలో నేర్పడిన కోలాహలవిధానము వర్ణింపఁదరముగానిదిగా నున్నది. ఈ యుద్ధకాలమునఁ గాకితపుకఱవు మెండుగదా! ఐననేమాయె! ఇది ప్రభుసమ్మితకార్యము! చూపఱకు ఇట్టి నిబ్బరము తోఁపించుటకు నిదర్శనముగా నన—ఎన్నెన్నిరంగులలోఁ గాకితాలవి—ఎంతవిరివిగానో తుండెతుండెములుగాఁ గత్తిరింపువిధానమున వినియోగింపఁబడి ఎంతేని పనివడుటమీఁదుగా వివిధాకృతులలో నిగ్గుదేల్పఁబడిన జిలుగుబుటేదారీ ఛాందినీలతల—తయారీసేఁత సదస్యులశిరస్సులను పరా

వృత్తశిరస్సులట్లు—నటనము సేయించినది. అచ్చటచ్చట వ్రేలాడఁగట్టఁబడిన - విద్యుద్దీపకళికలు పంక్రెండే. అవి రవికులతిలకుల యశఃప్రసారిక లట్లు ద్వాదశ భానుతేజంబున మిఱుమిట్లు గొల్పుచున్నవి. ఇట్టియెడ మహోత్సవారంభ నిమేషములు ఎంతయేని శోభాభరసంభూతములై తనరారినవి- ఈ యుత్సవ మంటపమున నేలమీఁద సాదాచాపలు—ఆచాపలపైని రత్నకంబళులు బర్వఁబడి ఆసనసమృద్ధి సేయుచున్నవి సభాద్వారము మొదల్కొని వేదికాపర్యంతభూమి బారెడు—వెడల్పున ఉపరథ్య సేయఁబడి అచ్చోట ఎఱ్ఱనిరత్నకంబళము పర్వఁబడినది. అద్దానిమీఁద నడిచి సభావేదిక కడకు ఏతెంచువారెల్లరికిని ఎడమచేతివంక పురుషసభ్యులు ఆసీను లయియుండిరి. కుడిచేతివైపున సోదరీమణులు కూర్చుండిరి. అట్లు కూర్చుండినవారిలోఁ జాలభాగము పురప్రముఖులు - మరల అందులో పెద్దసంఖ్య కోటలోనియుద్యోగులు-వీరుగాక బరంపురము మొదలు నెల్లూరిమధ్య వివిధప్రదేశములనుండి ప్రత్యేకాహ్వానము లందుకొని వచ్చినవారు పెక్కండ్రుగలరు. సంగీత కళాశాలలోని పురాతనవిద్యార్థిబృంద మిట్టిసంఖ్యలో హెచ్చు అనవచ్చును. పనితనమున ప్రత్యేకప్రాముఖ్యత గల చిన్నచిన్న రత్నకంబళములు కొన్ని సభావేదికపై నధిష్ఠింపఁజేయఁబడఁగా అవ్వానిపైని కుర్చీకి కుర్చీకి మధ్య ఎడమున్నచోట శిల్వరుజూబిలీ కార్యనిర్వాహకులలోని కొందఱు అధిష్ఠాతలయి యుండ్రి. ఆవేదికపైని రాజరాజాసనము లనిపించుకోఁదగిన ఐదుకురిచీలు అమర్పఁబడినవి. అక్కడనుండి ఎంతటి కోమలగాత్రస్వనము గలట్టి మృదువరి యుపన్యసించినను ఎల్లవారికి వినిపించునట్లు ఉపధ్మానమిచ్చు మైక్రోఫోనుమిషను ఒకటికూడ అమర్చఁబడినది. గం. 8-10 లకు వచ్చి కార్యక్రమమును నిరీక్షించుదృష్టిమై ఆవేగమున్న సన్మానసంఘాధ్యక్షులు తఱుచుగా జేబుగడియారమును దీసి దిలకించుచుండుటలో తుదకు గం. 8-30 ఐనది. ఈలోఁగానే కోలాహలముమై నిండియున్న సభలోనివారు కొందఱు సభారంభనిరీక్షకౌత్సుకంబున రిష్టువాచీలు చూచుచు ముద్రిత కరపత్రములను జదివి భవిష్యత్ కార్యక్రమమును అవగాహన చేసుకొనుచుండిరి:—

సభకువచ్చినవారిలో సన్మానసంఘసభ్యులు విరివిగా విరళములోసంగిన సంగీతాభిమానులు సభావేదిక ఎట్టయెదుటఁ గూర్చుండిరి. వారికి వెనుక తక్కినసభికులు—సంగీతకళాశాల విద్యార్థులు ఆసీనులైరి. సభావేదికముం గల పత్రికాప్రతినిధులు—రజితోత్సవ కార్యనివేదిక వ్రాయనేర్పడిన అఫిషియల్‌రిపోర్టరు ఈ మున్నగు కొందఱు సుఖోపవిష్టులైరి. సభకు వచ్చినవారిలో ఐచ్ఛికముఁగాక ముద్రితమైన గేట్‌ప్యాస్ ఉన్నవారికే ప్రవేశము అని వాలంటీరులకు ప్రబోధ మేర్పడియున్నందున ప్రతివారు సన్మానసంఘమువారినుండి అట్టిప్యాసులను సంపాదించుకొని —మరి— వచ్చిరి.

ఇట్లెన్నినిబంధనలు రమ్యముగా వాలంటీర్లచేఁ బరిపాలితము లయినప్పటికిని సంగీత కళాశాలావరణమంతయు జనసముదాయముతో నిండిపోయినది. ఆవరణయొక్క ప్రహరీ గోడపైనను—అందున్న చెట్లపైననుగూడ ఎక్కి యిమ్మహోత్సవము సందర్శింప

వలెనని తండోపతండములుగా జనులు రాఁజొచ్చిరి. ఇంతలోను వారియంతరంగమున కొలఁదికాలముననే-గద్దెకురావలసిన శ్రీమహారాజా విజయరామగజపతి మహాప్రభువారీయుత్సవమునకు విజయంచేయుదురని తెలిసి—ఆవేడుకకూడ కలిసివచ్చు నను ఆసక్తితో ఇసుక వేసినను రాలనంత హెచ్చుగా ప్రేక్షకు లేర్పడి రనవచ్చును. ఇంతట మహారాజకుటుంబమువారిలో విద్యావయోవృద్ధు లనఁ దనరిన శ్రీ శ్రీ శ్రీ ప్రతాపసింగ్‌జీవారు విజయంచేసి వేదికపై నొక సమున్నతాసన మలంకరించిరి. వారివెంబడిన శ్రీ వీణ వేంకట్రమణదాసుగారు (శ్రీమదానందగజపతి—జీ. సి. ఐ. యివారి నాఁటి వైణికవృద్ధు) కూడ వచ్చి సభావేదికపై సముచితాసనమున నధిష్ఠించిరి. 8-30 సరిగా అగుచున్నది. "యథారథాంగో దివసాధినాథః" అన్నట్లు చక్రవాకపక్షులన్నియు సూర్యదర్శనముకొఱకై ఎదురుచూచిన రీతిలో శ్రీసూర్యాన్వయాలంకారు లనఁదగిన శ్రీ శ్రీ శ్రీ విజయరామగజపతి—మహారాజావారు వేదికను సమీపించుటయు సభవారిలో ఆనందపారవశ్యము మై స్తబ్ధతయేర్పడి రోమాంచానందబాష్పపరంపర చూడనొప్పారెను. శ్రీవారివెంబడిన దివాన్‌బహదూరు దూర్వాసుల శ్రీరామశాస్త్రిగా రేతెంచిరి. శ్రీమహాప్రభువారు వేదిక నెక్కి సోఫాకుర్చీ నలంకరించినతోడనే శ్రీవారి కొకవైపున శ్రీరామశాస్త్రిగారును ఇంకొకవైపున సభాధ్యక్షులుగా ఆహూతులై వచ్చిన సంగీతకళానిధి శ్రీ. టి. వి. సుబ్బారావుపంతులుగారును వేర్వేరు కుర్చీలయం దాసీనులయిరి. ఇప్పటికే శ్రీ పి. యల్. యన్-రాజుగారు- మేడూరి శ్రీరామమూర్తిగారివంటి పురప్రముఖులు పెక్కండ్రు వేదికాపరిసరమునఁ గూర్చుండిరి. ఇంతట సభాప్రారంభకులుగా కాకినాడనుండి ఆహ్వానింపఁబడి వచ్చియుండిన శ్రీదివాన్‌బహద్దర్ కొమ్మిరెడ్డి సూర్యనారాయణమూర్తిగారు వచ్చి వేదికపైని సముచితాసనముం గైకొనిరి. వారును రాఁగనే సభారంభకార్యక్రమముగా మువ్వురుబాలికలు వాయులీనము అనుసరించి తోడుసేయుచుండఁగా మృదుమధురఫణితిలో,

"శ్రీగణనాథం భజరే-" ఆరంభించి ప్రార్థన-కార్యక్రమమును నెఱపిరి.

ప్రార్థన నెఱపినబాలికలు:—

౧. ద్వారం అలమేల్మంగతాయారమ్మ

౨. వింజమూరి లక్ష్మీదేవి

3. జొన్నలగెడ్డ అన్నపూర్ణ.

వయొలిన్ బొమ్మగంటి సుబ్రహ్మణ్యం-తరువాత ఈక్రింది జాతీయగీతము కూడ వీరిచేతను శ్రవణానందముగాఁ బాడబడినది:—

వందే వందే—భారతజననీ

భారతి జననీ

భాసుర హాసిని—పాప విదారిణి

పరమ పావనీ!

శ్యామలవేణీ !
కోమలవాణీ !
జగతీరాణీ !
వితరణపాణీ !
వరప్రదాయిని ! భారతజననీ
వందే వందే భారత జననీ
వందే వందే భారత జననీ—

౨. హిందూ ముస్లిం క్రైస్తవమాతా !
జైన పారసిక బౌద్ధప్రపూతా !
సకలశాస్త్రవిజ్ఞాన సమేతా !
ధీర వీరసుకుమార సుజాతా !
వరప్రదాయిని భారతజననీ !
వందే వందే భారత జననీ ?
వందే వందే భారత జననీ !

ప్రార్థన యిట్లు సభికతన్మయముగా ముగియఁగానే ఎస్టేటు కలక్టరుగా నున్న శ్రీ. సి. వే. రామకృష్ణ. యం. ఏ. వారు లేచి యిట్లు ఉపక్రమము నెఱపిరి:—వారి ఆంగ్లోపన్యాసములోని భావము లిక్కడ—తెల్లము సేయఁబడినవి.

Rajah Saheb,
Gentlemen and Ladies,

మనము సంగీతకళాశాలకు సంబంధించిన ఈమహోత్సవసమయమునం దుండగా అందుకు సంబంధించి నేను కొంచెము చెప్పఁదగియున్నది. విజయనగర సంస్థానము అన్ని విధముల శీనియర్ సంస్థానమని పురాతనమునుండి పేరు కెక్కియున్నది. ఆ సంస్థానపద్ధతులకు కొన్ని అంతరాయములు వస్తూఉండినప్పటికి అది కొద్దిలోనే తనంతటది తానై అన్నిన్ని స్వయంసమృద్ధంగా నడిపించుకోగలది అవుతుంది. ఇప్పుడు గవర్నమెంటువారి యోచనలో ఉండే జిల్లావిభజన సమస్యలో విజయనగరమే మండలరాజధానికూడా ఐతే కావచ్చు. అలాంటి అవకాశాలు హెచ్చేఉన్నవి. ఈ మండలచరిత్రమే కాదు—సంస్థాన చరిత్రమే కాదు చూచినకొలదీ పురాతన నాగరకతకు ఆలవాలమని అనిపించేదిగా నున్నది. శ్రీరాజా సాహేబువారు అధునాతనపద్ధతిలో శ్రద్ధవహించి ఎన్నో ఉత్కృష్టాశయములతో ఉన్నవారికోరికలను భర్తీచేయుతలంపు లున్నవారు (వినుఁడు వినుఁడు అని సభలో ఒకరు.)

సంగీతకళాశాలకు యూనివర్సిటీ అఫిలియేషను జరిగినగాని నిజమైన అభివృద్ధి చేకూరజాలదు. అట్టిపని యోచనలోఉన్నది. శ్రీరాజాసాహేబువారి హయాములో అఫిలి



Dewan Bahadur SRI KOMMIREDDI SURYANARAYANAMURTHI

యేషను సందర్భము—నిర్వహింపబడగలదని మనము అందరము ఆశింపగలము. ఈ సంగీత కళాశాల పదివేలయినా సాలేనా ఖర్చులేనిది. అఖిలియేషనుపని ముగియగానే పదివేల వంటి ఖర్చును సంస్థానము అవలీలగా భరింపగలదై యున్నది గనుక అంతటివృద్ధికి ఈసంస్థ అన్నివిధాలా తగియుండి డైమండుజూబిలీని గూడా జరిగించుకోగలదని ఆశిస్తున్నాను. అట్టి వృద్ధికి ప్రాతిపదికగా మన మిప్పుడు ఈ శిల్వరుజూబిలీని చేయగంటిమి. ఈపట్టున యూన్యాఫిక్షు ఎశాడమీసంస్థాపనము అన్నివిధాల అవసరము ఐయున్నది. తగియున్నది. ఈప్రయత్నము లన్నింటికిని శ్రీద్వారం వేంకటస్వామినాయఁడుగారు ఉత్సాహభరితులై బాధ్యతవహించి యున్నారు. అందులకుఁ దగినట్లుగా అనుభవపూర్వకమయిన సలహాల నియ్యగల శ్రీకొమ్మిరెడ్డి సూర్యనారాయణమూర్తిగారిని—విశేష శేముషీవిరాజితులైన శ్రీ టి. వి. సుబ్బారావుపంతులుగారిని ఎన్నుకొని వారిని ఈ శిల్వరుజూబిలీ కమిటీవారు ఈ సభాకార్యక్రమమునకూ ఆహ్వానించియున్నారు. ఇప్పుడు అన్నివిధముల కార్యారంభమునకు తగు సమయమై యున్నది. గనుక ఇఁక నేను విరమింతును.

(చప్పట్లు)

తరువాత సిల్వరుజూబిలీ సన్మానసంఘాధ్యక్షులవలన శ్రీ దివాన్‌బహాదూరు కొమ్మిరెడ్డి సూర్యనారాయణమూర్తి నాయఁడుగారు పుష్పమాలాలంకృతులు గావింపఁబడిరి. కాఁగనే వారు సభాప్రారంభకబాధ్యతతో ఇట్లు ఉపన్యసింప దొడఁగిరి:—

Maharajah Saheb

స్నేహితులారా!

పండితులకు—విద్వాంసులకు నమస్కారము. నేను చెప్పఁదలఁచిన సందర్భము లన్నింటిని ముక్తసరుగా కాకితంమీద వ్రాసికొని ఉన్నాను. దానినే చదువుతాను—ఏమైనా తప్పులుంటే మన్నింపవలసిందని కోరుతున్నాను—

ఇట్లు సభాప్రారంభపు టుపన్యాసము మొదలిడునప్పటికి ఉదయం గం. 9-5 ఐనది. అటుతరువాత ముద్రితప్రతిని వా రిట్లు చదివిరి.

## సభాప్రారంభకుల ఉపన్యాసము

గానకళాభిమానులారా!

మనదేశమున కార్వేటినగరము, తంజపురి, మధుర మున్నగు ఆంధ్రరాజుల రాజధానులును, బొబ్బిలి, పీఠికాపురము, విజయనగరము మొదలగు ఆంధ్రదేశపు సంస్థానములును తౌర్యత్రికాత్మకమగు సంగీతమున కాటపట్టులై కర్నాటగాన ప్రశస్తిని నిల్పి వన్నెకెక్కినవి. లలితకళాపోషక స్థానమగు విజయనగర సంస్థానపోషిత సంగీతకళాశాలయొక్క రజితోత్సవములు జరిపించుతరి నన్ను ప్రారంభకునిగా మీర లెన్నుకొనుట నాకు సంగీతమునగల కొలది అనుభవముకన్న మీ సంస్థానాధిపులు శ్రీ శ్రీ ఆనందగజపతి మహారాజుల

వారితోను, మరి వారికుమారులు, మనుమలతోను నాకుగల పరిచిత కారణమని తోఁపించును. ఇట్టి అధ్యక్షతపదవికి సమర్థులు పెక్కురున్నందున నేను వార్ధకముచే నంత సమర్థుఁడ గానని ప్రథమమున నుపేక్షించితిని గాని ప్రిన్సిపల్ డాక్టరు సుబ్రహ్మణ్యయ్యరు ఎం. ఏ. పి. హెచ్. డి. వారును మరి యాయూరి నామిత్రులును నన్ను ప్రోత్సాహము చేసి నన్నిట్లు నిలిపిరి. అందులకును నాతోపాటుగ కాకినాడ గానసభ కార్యనిర్వాహకు లాహ్వానింపబడినందుకున్ను నాకృతజ్ఞతను దెలుపుచు నాకుగల సంగీతానుభవమును మీకు యీకొలది వాక్యములతో విన్నవింతును.

భారతదేశమున సంగీతము మానవుని జీవితవిధానమునకు ముఖ్యముగనుండుట తెలియదగును. ప్రతి క్రతువు, ఉత్సవాదులు గానములేక నెరవేర్పబడుటలేదు నాదవిద్య ఓంకారజనితమై సప్తస్వర పూర్వకమై మోక్ష ఫలప్రదాయినియై తనరారుటను గూర్చి మన శ్రీ త్యాగరాయ శిఖామణి పాడినాడు. ఋగ్వేదకాలమున (3500 బి సి) ఉదాత్తానుదాత్త స్వరితములకు తుల్యములగు స, మ, ప స్వరములును సామవేదకాలము (2500 బి సి) నాటికి వీని స్వరాంతరములు (Intervals) చొప్పున తక్కిన రి, గ, ద, ని స్వరములు చేర్చి సప్తస్వరము లెంచబడుట విదితము. అనంతరము భరతుని కాలమున (4-వ శతాబ్దము బి సి) షడ్జమధ్యమ గ్రామములును, వీనియందు కాకలి, అంతర స్వరములు కొన్ని నియమములు చొప్పున చేర్చునప్పటి జాతి రాగములు విశ్రుతము లాయెను. ఇఁక శార్ఙ్గదేవుని కాలమున (1210-1247 ఎ. డి.) వరకు ఇట్లు గ్రామ రాగములు, భాష విభాష అంతరభాష మున్నగు రాగ విభాగము చొప్పున అమలునందుండెను. అందుచే నీకాలము వరకు గ్రామరాగ కాలముగ నెంచబడును. ఇప్పటికి సంగీతము సర్వతోముఖముగ రాగమునను, వాద్యమునను, నాట్యమునను, తాళమునను అభివృద్ధి జెందినట్లు తెల్లము. స్వర వికృతభేదములచే శార్ఙ్గదేవుఁడు 256 రాగములు గ్రహించి చెప్పినాఁడు. నాట్యరీతులు గూర్చి పాలకుర్కి సోమనాథుని విరచితములందు తెలియనగును. అయ్యవి మన కాలము నాటి నృత్యమునను తెలియఁగలము. భరతుని వివిధకరణములు (Poses) చిదంబరమందలి దేవళ కుడ్యముల జిత్రించి మనవారు తమ నాట్యకళను సుస్థిరము జేసికొనినారు. ఉదయ శంకరుఁడు తనకియ్యవి తోడగుట గూర్చి పలికియుండెను.

ఇఁక మేళముల కాలము (అనగా 13-వ శతాబ్దము మొదలు 17-వ శతాబ్దము వరకు) కర్ణాటక గాన ప్రశస్తిని చాటును. ఈకాలమున ఆంధ్ర భరతాచార్యులు కల్లినాథుడు, రామామాత్యుఁడు, సోమనార్యుఁడు మున్నగు శాస్త్రవేత్తలు ఆయా కాలములందలి, లక్ష్యసంగీతమునకు లక్షణ గ్రంథములు విరచించి కర్ణాటగాన పద్ధతి నిర్మించి కీర్తిగడించిరి. మరియు ఈ కాలమున తాళ్ళపాకంవారి సంకీర్తన పద్ధతి - జక్కపాటల వాఙ్మయము, యక్షగానములు మున్నగు గేయ ప్రబంధములు వెలసి తెనుగువారి ప్రజ్ఞ నుగ్గడించుచున్నది.

అనంతరము 72 ప్రస్తార మేళముల కాలమున (అనగా 17-వ శతాబ్దము మొదలు నేటివరకు) కర్ణాటగానము హిమవత్పర్వతమంతటి మహోన్నతపదవి నొందియుండుట జూతము. తంజపురి రఘునాథరాయలు ఆస్థానసచివుఁడును, కవియు గాయక శిఖామణియు నగు గోవిందదీక్షితులును ఈయన కుమారుడు వెంకటమఖిప్రభృతులు స్వరప్రస్తారము ననుసరించి 72 రాగాంశ రాగములును వీనిజన్యములు పారిశ భాషాంగ రాగములు మరి పెక్కు వక్రరాగములు గ్రహించి వానిని వర్ణించి విశ్రుతకీర్తి గడించిరి. వీరిపద్ధతి మన మనుకరించు చున్నారము. అయ్యది ఉత్తరహిందూస్థాన సంగీతజ్ఞులు కీర్తిశేషులయిన N. V. భాత్కండే. విష్ణుదిగంబరు మున్నగువారి కనుసరణీయముగ నున్నదనిన యద్దాని ప్రశస్తి దెలియగలదు.

ఏకాలము వారికైనను, ఏదేశము వారికైనను ఆశ్చర్యమొనరించు విధమున నాయికా నాయకభావములు పుంఖాను పుంఖములుగ రసపూరితము లొనరించిన క్షేత్రజ్ఞుని పదములు కర్ణాట నాట్యప్రశస్తిని తెలుపగలవు. కార్వేటి నగరాధీశుఁడు వేంకట పెరుమాళ్రాజేంద్రుని యాస్థానవిద్వాంసుఁడు గోవిందసామయ్య పదవర్ణములు ప్రతిభామూలకములు. అనన్యసామాన్యములు, పైడాల గురుమూర్తిశాస్త్రిగారి గీతములు రాగకళాపోషకములు. పల్లవి గోపాలయ్యగారి కీర్తనములు రాగాలప్తిపూర్వక పల్లవి ప్రజ్ఞను చాటును. గర్భపురి సుబ్బారాయుఁడు, ధర్మపురివారు, గట్టుపల్లివారు మున్నగు సంగీత రసజ్ఞుల జావళ్లు రాగరసము వెలిబుచ్చునవిగ నున్నవి ఇఁక శ్రీత్యాగరాజు, శ్యామశాస్త్రి, దీక్షితులు మొదలగువారి కృతులు స్వకీయ భక్తిభావపూరితములై భక్తిసంగీతముల యవినాభావమును వెల్లడించుచున్నవి.

ఇట్లు కొంతకాలమువఱకు సంగీతము అన్నియంగములందును మిక్కిలి పుష్టి జెంది, చెలువముదాల్చి అల్లారుప్రియముగ నుండెను. కాని ఇప్పుడీకళ తనలాలిత్యమును పోగొట్టుకొని కృశించియున్నదేమో యని శంకింపవలసియున్నది. ఇందుకు కారణము పూర్వమునందువలె రాజ్యాధిపుల యాదరణ పోషణ లేకపోవుట యని యెంచనగును. అద్దానికి పూర్వపు ఔన్నత్య మొదవించుటకు గానసభలు నిలుపుచున్నారు. గాయకమహాసభలు కూర్చుచున్నారు. సర్వకళాశాలలందు పాఠ్యప్రణాళికలు చేర్చుచున్నారు. ఈ విజయనగర సామ్రాట్టులు గానకళాశాలను ఇరువదైదు వత్సరములనుండి నడుపుచు విశ్రుతకీర్తిని గడించుచున్నారు. తక్కినచోటుల నీవిద్యకు నిలకడలేకపోయినను ఈయూరి శ్రీ శ్రీ ఆనంద గజపతి మహారాజులవారి యాస్థానము స్థలమిచ్చెను. ఇందుచే గురాచార్యులువారు, నందిగాని వెంకయ్యగారు, కలిగొట్ల కామరాజుగారు, దూర్వాసుల సూర్యనారాయణశాస్త్రిగారు, కవిరాయణి లక్ష్మినారాయణగారు, స్వామినాథపిళ్లగారు మున్నగు సంగీతకోవిదులు ఆదరింపబడుట విదితము. ఆంధ్రులేకాక తచ్చూరి శింగరాచార్యులు మున్నగు దక్షిణ దేశమువారును ఈ యాస్థానమువారిచే నాదరింపబడిరి.

సంగీతకళ సత్వరమున పూర్వపుఔన్నత్యమునకు దెచ్చుటకు వలయుసాధనములారయునప్పుడు సంగీతకళాశాలలు ముఖ్యమగుచున్నవి. కాకినాడలో కూడ ఈకళాభివృద్ధికి శ్రీసరస్వతీ గానసభలు నడపబడుచున్నవి. అచ్చటను గానకళాశాల నిర్వహించుటకు వసతిగృహ మావశ్యకమగుటచే నా యుద్యమము నుదారులగు ధనాధిపుల సహాయమున నెరవేర్పగలుగునని యాశించుచున్నాను. ఈ కళాశాలయందు డిప్లమో మున్నగు బిరుద పట్టము లొసగునట్లు అచ్చటి గానసభయు సంగీతపోటీ పరీక్షలు నిర్వహించి ఉత్తీర్ణులకు బంగారుపతకములు రజితపాత్రలు బహుమాన మొసగుచున్నది. మరి పెక్కుతావుల గానసభలు ప్రజాదరణవలన నిర్వహించి ఈ కళారాధన చేయుచున్నారు.

ఇట్టిసేతలవలన సంగీత మిప్పు డెంతటి యభివృద్ధికి వచ్చినదియో జూతము. పూర్వముకన్న సంగీత మిప్పుడు జనబాహుళ్యత నొందినదనుట తథ్యము. సర్వకళాశాలలు పాఠ్యప్రణాళిక లేర్పరచి ఈవిద్యను ఘనముగ జూచుటయు ముదావహము. వృత్తికొఱకు కాక కేవల కళారాధన నిమిత్తము సంగీతమునేర్చి వృత్తిపరులగు గాయకులుకన్న మిన్నగ పాడు 'ఎమచ్యూరు' లలనామణులు మిక్కిలి కలుగటయు మంచిదే! అట్టులయ్యు నీకళ పూర్వపుఔన్నత్యమున లేదనుటయు సంప్రదాయమున కొంత కొఱవడుచున్నదనుటయు వింధుము. శరభశాస్త్రి, వైద్యనాథయ్యరు, తిరుకోడికావల్ కృష్ణయ్యరు, పుష్పవనమయ్యరు, గోవిందుస్వామిపిళ్లె, గురాచార్యులు, వెంకటరమణదాసు మున్నగువారి గానమును వినిన మాబోంట్లకు చెవికి చిత్తమునకు హాయి నొనగూర్చుచు జీవస్వరాధిక రాగవిన్యాస సంప్రదాయ మిప్పుడు అంతగ లేదేమో అను ఆలోచన కలుగుచున్నది. శ్యామశాస్త్రి, త్యాగరాజు మొదలగు మహనీయుల కృతములందు తెలియనగువిధమున మధ్యమకాలపు స్వరకల్పనలు రెండు మూడుచేయుటకు మారుగ ప్రజ్ఞచూప్ప నేమూడు, నాలుగు కాలపు పెక్కు ఆవృతముల స్వరకల్పనలు బాహుళ్యముగచేయుట అనవసరమని చాల మందికి తోఁచకపోదు. గాయకునికి మృదంగము హిందూస్థాని గానమున తబలవలె అనుకరించుచుండుట సవ్యముకాని అయ్యది 'తని' వాద్యమువలె పెద్దకాలము కొలిపించుట పెక్కుఱకు సహ్యముకాకున్నది. మరియు గాయకుని గానమున కనుకరించుటకు మృదంగము సరియైయుండ కొన్నిచోట్ల ఘటము, కంజుర, మోర్సింగు, కొనగోలు, డోలకు తాళవాద్యములచేర్చి ప్రదర్శనములు ఏర్పరచుట అంతభావ్యముకాదేమో యని ఎంచబడుచున్నది.

ఇఁక గాత్రజ్ఞులగూర్చి రెండుమాటలు చెప్పవలసియున్నది. ముఖ్యముగ మన ఆంధ్రదేశపు పెక్కురుగాయకులు తమశారీరమును శ్రుతివంతముగ జేసికొనక, శ్రుతి తమ కక్కర లేదనునట్లు పాడుచు ఘనతగాంచకున్నారు. ఒకరిని చెప్పుటగాదు మన్నించుడు. ఇట్టివారు ప్రజ్ఞాధికమే సంగీతపరమావధి అని పెడదారిని ద్రొక్కుచుందురు. పాశ్చాత్య గాత్రజ్ఞులవలె తమయెదుట అద్దముపెట్టుకొని సంగీతమును విద్యార్థులు అలవరచుకొని శ్రుతిపక్వముగ బాడిన మెప్పు వడయగలుగుదురనుట నిజము.

సంగీతకళాశాలలందు గురుకులవాసము లేకున్నదనుట నిజమే. ముఖ్యముగ నీ గానవిద్య గురుముఖమున పెక్కు శుశ్రూషతో నేర్పబడుటగూర్చి మేటిగాయకులు అప్పుడప్పుడు నాతో చెప్పుట కలదు. అప్పుడే సంప్రదాయ సంగీతము వెలయునని వారు చెప్పుచుండిరి. ఇందు కొంతసత్యము కలదు. పుస్తకములనుండియు పాఠశాలలలో ఏరెండు గంటలసేపో నేర్పిన గానవిద్య పట్టుపడదు. ఏయే రాగమున రంజకమగు ఏయేశ్రుతిలేక ఛాయస్వరము విదితమగునదియు గురుశిష్య పరంపరగా తెలియనగును. ఉదహరణముగ శోగడరాగమందలి మధ్యమము, సావేరిగాంధారము, అరభిధైవతము, గౌళఋషభము మున్నగునవి గురువునుండి సంప్రదాయముగ నలవడిన ఆయారాగములు జీవకళతో నుండగలవు. అట్లు లేనిపక్షమున ధ్వనిశాస్త్రము, కర్ణాటరాగ సంప్రదాయము గుఱించి ఆయా రాగములందలి జీవకళనొనగూర్చు శ్రుతులను తెలుపగలుగు కీర్తిశేషులగు శ్రీనివాసయ్యాంగారు, మరి శ్రీమాన్ వింజమూరి నరసింహాచార్యులుగారు మున్నగు గానశాస్త్ర పరిశోధకుల రచనలు కొంత సాయపడగలవు. ఇట్టి సంగతులు కళాశాలలందలి విద్యార్థుల కుపాధ్యాయులు చెప్పుచుండిన లాభకరమగును.

సంగీతము మనప్రదేశమున అంతఘనత గాంచలేకుండుటకు మరియొక కారణము ఉపాధ్యాయుల యశక్తియే యని తోపించును. నాలుగువర్ణములు రెండుకీర్తనములు నేర్చి విద్యాపారంగతను సంపాదింపకయె విద్యార్థులకు ఆర్మోనియంతో 'సరిగమ'లు నేర్పు గురులున్నంతకాలము ఈకళ నష్టపడక మానదని తలంపబడుచున్నది. వీరు సంప్రదాయము కాని శ్రుతినికాని పాటించరు. మరియు లేప్రాయపు విద్యార్థుల సమర్థతా సమర్థతలు కీర్తనాదులు నెంచి వారికి లెస్సగ గఱపరు. పుస్తకాదులందు కీర్తనలెంచి తమకు రానివాని సహితము గమకములు పాటింపకయే నేర్పుగురులు విద్యార్థుల కెట్లు తోడ్పడగలరు? అట్లు నేర్చు బాలబాలికల సంగీతము వన్నెకెట్లు వచ్చును? ఇందుచే ముఖ్యముగ నుపాధ్యాయులకు తగుశిక్షణ మొసంగుపాఠశాల (Training School) యావశ్యమగుచున్నయది విద్యార్థుల గ్రాహ్యశక్తి ననుసరించు పద్ధతులచొప్పున పాఠ్యప్రణాళికలుగల ఈపాఠశాల విద్యాంసులవలన సంగీతము తదితర విద్యలవలె సక్రమముగ జనబాహుళ్య నొందగలదని యెంచవచ్చును.

సంప్రదాయము ననుసరించి సత్వరసంగీతాభివృద్ధి కలుగుటకు మరియొక ముఖ్య విషయము విన్నవింతును. సంగీత విద్వత్సమితి (Academy of Music) నెలకొలుపుట ముఖ్యావసరముగ నున్నది. గానకళనుగూర్చియు, తదితరకళలందును విద్వత్సమితి యొనర్చు పనులు అపారములుగ నుండును. ఇట్టిసమితి యావశ్యకత ప్రతిదేశమువారు గుఱించుచుండిరి. ఆంగ్లేయకవి మాత్యూ ఆర్నాల్డు (Mathew Arnold) ఫ్రెంచిభాష యొక్క తీర్పు ప్రశస్తములగూర్చి చెప్పుచు నిందులకు విద్వత్సమితిచేసిన పనులు వర్ణించుట చూడుడు.

"An institution like the French Academy owed its existance to a national bent towards things of the mind, towards culture, towards clearness, towards correctness and propriety of thinking and speaking and in turn promoting these things *set standards* in many directions—"

ఇట్లే సంగీత విద్వత్సమితియు కర్ణాట గానప్రశస్తిని - సంప్రదాయమును నిలుపుట-తమిళ ఇసైసంఘమువారు తెనుగుగేయములను పాడకుండుటకు తీర్మానించుకొనుటచే నాదేశమున వ్యాప్తిలోనున్న వానిని సేకరించుటకు ఇచ్చటనుండి తగిన విద్వాంసులను పంపి అట్లు సేకరించిన కీర్తనాదులను సంప్రదాయముగ స్వరయుక్తముగ నచ్చొత్తించుట-సర్వకళాశాలాధికారులకు వలయు సలహాలనొసగుట-ఇత్యాది పెక్కువిధముల తన పనిని నెరవేర్పగలుగును. ఆయారాగాది లక్షణములు, లక్ష్యము ననుసరించి నిర్ణయించును. పూర్వపు లక్షణగ్రంథములను తెనుగున తాత్పర్యసహితముగ నచ్చువేయుటకు తోడ్పడును. ఇంకను పెక్కురీతుల సంగీతాభివృద్ధికి వలయు సాధనములు నెరవేర్పగలుగును. ఇట్టి విద్వత్సమితినిగూర్చి మాయూరి శ్రీ సరస్వతీగానసభవారి గాయకమహాసభ తీర్మానించియుండెను.

నాదోపాసన విషయమున భాషాభిమానముల జూప నవసరములేదని తలతును. ఈ కళకు భాష, రంగు, దేశము, మతము, జాతి ఇట్టివానితో నిమిత్తములేదు. కీర్తనాదులందు భాష ప్రధానస్థానము నాక్రమించుచున్నది. రాగాలప్తియందును వాద్యములందును భాష గమనింపబడదు. ఆయాకీర్తనయొక్క భాష తెలియనంతమాత్రమున నందలి గానరసమును గ్రోలలేకున్నామా? రాగ విన్యాసాధికమును చూడలేకున్నామా? ఆయాకీర్తనయందలి అర్థమా భాషరానివారు తెలిసికొననగుకద! అట్లు సేయుటకు మారుగ అరవవారు తెనుగుకీర్తనలు పాడకూడదనుటయు దెనుగువారు అరవకీర్తనలు పాడకూడదనుటయు భావ్యముకాదేమో అని అభిప్రాయపడుచున్నాను.

మహాశయులారా!

ఇంతదనుక గానకళ సంప్రదాయముచొప్పున జనబాహుళ్యతనొందగలుగు సూచనలు నివేదించియుంటిని. అయ్యది కార్యరూపము దాల్చుటకు మీ కళాశాలయు, సరస్వతీ గానసభయు బాటుపడునను నమ్మిక నాకు కలదు. ఇందుకు కొంతకాలముపట్టుననుట తథ్యము. వార్ధకమున నున్న నేను సంగీతము పూర్తిగ నౌన్నత్యముదాల్చుటను కనుగొనలేకపోయినను నాయాశయములు నెరవేరగలవను సంతసము నావార్ధకమును మరపించుచున్నది.

ఇక మీసంగీతకళాశాలయొక్క యిరువదియైదు వత్సరముల యభివృద్ధిగూర్చి ఒకమాట చెప్పి విరమింతును. హరికథ పితామహు డనదగు శ్రీమదజ్జాడాదిభట్ల నారాయణదాసుగారు మీకళాశాలను 1919-వ సంవత్సరమునుండి 1936-వ సంవత్సరమువరకు చక్కగ నడిపిరి. అప్పటినుండి నేటివరకు సంగీతకళానిధి ద్వారం వేంకటస్వామినాయుడు

గారు మిక్కిలి ప్రజ్ఞతో కళాశాలను సాగించుచున్నారు. 1919-వ సంవత్సరమున నుండిన విద్యార్థులసంఖ్య క్రమముగ హెచ్చుచు నేడు 72 గురు కలరని తెలిపిన ఈకళాశాల యొక్క అభివృద్ధి ఔన్నత్యము తెల్లమగును. బాలికలయొక్క సంఖ్య 28 వరకు ఉండుట ముదావహము ఇందు పట్టములు పొందిన విద్యార్థులు మనదేశమున అందందు గాన ప్రదర్శనములు సల్పి ప్రజాశ్లాఘ్యతను పొందుచున్నారనిన ఇచ్చట విద్యాబోధన క్రమము- ప్రిన్సిపల్ మరి తక్కిన ఉపాధ్యాయులయొక్క శ్రమ, ప్రతిభ చాటగలదు. ప్రిన్సిపల్ వేంకటస్వామినాయుడుగారు నాకు ప్రేమాస్పదులు. వీరు మన ఆంధ్రదేశమునసేకాక తమిళదేశము, మైసూరు, హైదరాబాదు, తిరువాన్కూరు ప్రదేశములందును, ఉత్తర హిందూస్థానమునను తమ ప్రజ్ఞనుచూపి మేటి విద్వాంసులుగ ప్రఖ్యాతినొందుట ఆంధ్రుల మందరము గర్వపడవలసిన విషయము. వీరు ఈకళాశాలకు ప్రిన్సిపల్‌గ నుంట కళాశాల యొక్క అదృష్టమని యెంచవలసియున్నది. వీరిట్లున్నంతకాలము ఈకళాశాల మహోన్నత పదవికి రాగలదు.

వీరికి లోకములో మంచిడిమాండు ఉన్నది. వీరి విద్యపైని సంగీతలోకములో మంచి ఆదరాభిమానములు ఏర్పడ్డవి. లోగడ వీరికి చిదంబరంనుంచి ఉద్యోగపుపిలుపు హెచ్చుజీతముమీద వచ్చియున్నది. ఐనను దానిని వారు ఈసంస్థానమునందు ఉండుకున్న విశ్వాసముచేతను ఈసంగీతకళాశాలయొక్క వృద్ధిపట్ల ఉండుకున్న అభిమానముచేతను వదులుకొని ఉండడం నాకు తెలుసును ఇట్టి అభిమానము సమర్థత గల విద్వాంసుడు ప్రిన్సి పాలుగ ఉండడంవల్ల ఈసంగీతకళాశాల మహోన్నతపదవికి తప్పక రాగలదని మనం అందరం ఆశించదగివుంటుంది.

దయామయుడగు భగవానుడు మీ సంగీత కళాశాలను ఆచంద్రార్కము వర్ధిల్లునట్లు కృపజేయుగావుత! మీపాఠశాలను నిర్వహించు శ్రీ శ్రీ విజయనగరం మహా రాజుల కుటుంబమునకు భగవానుఁడు ఆయురారోగ్యైశ్వర్యముల నొసగుగావుత మని ప్రార్థించుచు నాయీమాటలతో మీకార్యక్రమముపక్రమింప గోరుచున్నాను.

ఈ కార్యక్రమము ముగింపు. 9-30.

ఈరీతి కార్యక్రమముద్వారా గం. 9-30 అయినవెంటనే విజయనగరం మహారా జాంగ్లకళాశాల ప్రిన్సిపాలుగారును సంగీతకళాశాల శిల్వరుజూబిలీ కమిటీఅధ్యక్షులును ఐన శ్రీ. కే. ఆర్. సుబ్రహ్మణ్యార్ యం. ఏ. గారు సభాధ్యక్షుప్రతిపాదనము గావించు టకు లేచిరి. ఆసందర్భమున వీణ వెంకటరమణదాసుగారు - నారాయణదాసుగారు - ద్వారం వేంకటస్వామినాయఁడుగారు ఈయిందఱి విద్వత్ప్రశస్తినిగూర్చి ప్రాసంగికముగా ముచ్చటించిరి. అధ్యక్షపదవికి ఆహ్వానింపఁబడి విచ్చేంచియున్న శ్రీసంగీతకళానిధి శ్రీ టి. వి. సుబ్బారావు, బి. యే. బి, యల్ గారి సంగీతకళాభిజ్ఞానముంగూర్చి ప్రాధాన్యముగా ఉపన్యసించి వారు మదరాసు సంగీతపరిషత్తునందు వివిధ విశ్వవిద్యాలయములందు సంగీత

లౌకికవిజ్ఞానాభివృద్ధిం గూర్చి పరిశ్రమించి దేశమునకు ఒడఁగూర్చుచున్న మహోపకృతి సభినందించిరి. సభ్యబృందము కోలాహలముగా కరతాళధ్వనులు సేయుచుండ అధ్యక్షుల మెడలో పుష్పమాలను వైచి సభాధ్యక్షపదవిలో శ్రీ సుబ్బారావుపంతులుగారిని సమ్మానించిరి. వీరినిగూర్చి ఉపన్యాసకులు సభికుల కెతింగించుటలో వీరి ఆదిమనివాసము కళింగోత్కలల మధ్యభూమి యగు బరంపురంప్రాంతమనియు, ఆంధ్రులేయనియు ఇప్పటికిని కొనుకుత్రివారు మున్నగువారీప్రాంతమున వారికి బంధుగు లున్నారనియు - ఇటీవల వృత్తివశాత్తు మదరాసు ప్రాంతీయు లైనందున తమిళులవలె జూపట్టుదురనియు చెప్పిరి. వారికి సంగీతాభిమానము మాతృదేశాభిమానము మెండనిరి. ఇట్టి వీరి సంగీతవిద్యాభినివేశ నిరతి లోకముచే బాగుగా గుర్తింపఁబడుటయు సంగీతకళానిధి బిరుదభూషితులై వారుండుటయు వివరించిరి.

ఇట్లు ఈకార్యక్రమము ముగియునంతలో సభికుల కరతాళధ్వానపరంపర నిరంతరాయ మగుచుండ అధ్యక్షప్రతిపాదనను బలపఱుపవలసి లేచిన సంగీతకళానిధి శ్రీ ద్వారం వేంకటస్వామిగారిని గాంచికూడ సభ్యబృందయు కరతాళనినదపారవశ్యము పాలయిరి. "నేను బలపఱచుచున్నా" నని ఈసందడిలో లీనమైపోయిన వాక్య మొక్కదానిని పలికి శ్రీ వేంకటస్వామినాయఁడుగారు ముగించిరి. ఆ తరువాత అధ్యక్షులు ఆంగ్లోపన్యాసముం జదివిరి.

## అ ధ్య క్షో ప న్యా స ము

పిమ్మట శిల్వరుజూబిలీ కమిటీఅధ్యక్షులు శ్రీ శ్రీ శ్రీ విజయరామగజపతి మహాప్రభువువారికి సమ్మానపత్రికను సమర్పింప లేచిరి. మహారాజ బంధువులలో విద్యావయోవృద్ధులై సభ కేతెంచియుండిన రాజాశ్రీ ప్రతాపశింగ్ జీవారికిని - శ్రీ వీణ వేంకటరమణదాసుగారు (శ్రీ ఆనందగజపతీంద్రులనాఁటి విద్యావృద్ధు) వీరికిని మెడలో పుష్పదామస మలంకృతి చేసి నమస్కరించి - శ్రీశ్రీశ్రీ మహారాజావారికి పుష్పదామ మర్పించి ముద్రితములయిన కాకితములు వాలంటీర్లవలన సభికులకు అన్నిదిశల నందింపఁబడుచుండఁగా చదివి సన్మానపత్రిక నందించిరి. (చూడుఁడు ఆంగ్లోపన్యాసములు)

సన్మానపత్రికను పఠించి అర్ధానిని దంతపు పనితనముగల సి యస్ రాజుగారు వైజాగు చేసిన సంగీతకళాశాల ప్రతిమయును బంగరుతేకుమీద పేరును గల ఐవరీ క్యాస్కెట్టుతో శ్రీ శ్రీ శ్రీ మహారాజావారికి సమర్పించిరి. (సభలో కరతలధ్వనులు) ఎంతో చక్కని పనితనము చూపబడిన ఆ కాస్కెట్టును అందుకొని అటుపిమ్మట శ్రీప్రభువువారు తమయభిప్రాయములను సభ్యులసమక్షమున జాహిరత్ చేయించిరి:- చూడుడు ఆంగ్లోపన్యాసములు.

ఇఁకమీఁదటి కార్యక్రమములలో సంగీతకళాశాల ప్రిన్సిపాలులయొక్క చిత్రపటావిష్కరణ మహోత్సవములు జరుపఁబడఁ దగియుండెను. అందులకై దివాన్ బహ



SRI A. NARAYANADAS

దూరు శ్రీ దూర్వాసుల శ్రీరామశాస్త్రిగారు పుష్పమాలాలంకృతులుగాఁ జేయఁబడిరి. అంతట వారు ఇట్లు ఉపన్యసించిరి:—

మహాశయులారా! ఇంతవరకు ఉపన్యాసాలు వినివున్నాం. సూర్యనారాయణ మూర్తినాయఁడుగారి ఉపన్యాసం - అధ్యక్షులైన సుబ్బారావుపంతులుగారి యుపన్యాసం శ్రీప్రభువువారికి సన్మానపత్రసందర్భం - అందుమీద శ్రీప్రభువువారి శిష్టయి ఇవన్నీకూడా సంగీతకళాశాలకు గొప్పభవిష్యత్తు తప్పక యేర్పడగలదని మనం నిశ్చయించుకొనుటకున్ను ఆనందించుటకున్ను కారణ మవుతూవుంది. ఇలాంటప్పట్లో ఇక నాకర్తవ్యం ఇదివరలో ఫస్ట్ ప్రిన్సిపాల్‌గాయుండి కీర్తిశరీరులైన శ్రీ అజ్జాడాదిభట్ల నారాయణదాసుగారి చిత్రపటావిష్కరణము-ఇది మీయెల్లరిచేతను నామీద ఉంపబడ్డభారం-ఐనప్పటికి ఆపనికి నేను హక్కు కలిగి ఉన్నాననియే నా మనోనిశ్చయం - ఎందువల్లనంటే నాబాల్యకాలపునాటి-విద్యార్థిదశ మొదల్కొ నిన్ని - 1889 లో ఐ యుంటుంది. అప్పటినుంచిన్ని అతడు నాసహాధ్యాయుడై ఉండడంవల్ల అతణ్ణిగురించి అన్నీసందర్భాలు నాకు బాగా తెలుసును. అతని మరణపర్యంతము నేను అతణ్ణి ఏదోవిధాన్న మాయింటికి అతనువస్తూఉండడం ద్వారానో నేను విజయనగరం వచ్చినప్పుడల్లా అతణ్ణి నేనుచూచి పరస్పరకుశలప్రశ్న లందుంటూ ఉండడంవల్లనో-బాగా యెరిగిఉన్నవాణ్ణి. నాబాల్యదశఅంతా విజయనగరంలో గడిచింది. శ్రీ ఆనందగజపతి దర్బారులోనే పుట్టిపెరిగినా ననుకోదగినంత చనువుతో నేను కోటలో తిరుగుతూ గడిపినవాణ్ణి. మాతండ్రిగారైన శ్రీ దూర్వాసుల సూర్యనారాయణసోమయాజులు గారు 1895 దాక ఆమరణాంతము శ్రీమదానందగజపతీంద్రులవారిచే అత్యంతాదరపాత్రముగా వారి ఆస్థానములో వైణికవిద్వాంసులై యుండిరి. అటుతరువాత ఉద్యోగవశాత్తు విజయనగరం విడిస్తిని. నేను 9 ఏళ్ల కుఱ్ఱవాణ్ణైయుండగా నన్ను శ్రీమదానందగజపతీంద్రుల సన్నిధికి మాతండ్రిగారు వెంటబెట్టుకొని వెళ్లిరి. ఆమహాప్రభువువారే నన్ను ఇంగ్లీషు నేర్చుకోమని హెచ్చరికచేసి అందులకు మాతండ్రిగారికి ఉత్సాహము కల్పించిరి.

1893 లోనే శ్రీమదానందగజపతి మహాప్రభువువారికి విజయనగరమందు సంగీతపాఠశాలను స్థాపింపవలెనని కుతూహలము కలిగినది. ఒక చిన్నపాఠశాల ఆరంభమైనది కూడను. నేను అప్పటికి శ్రీరాజాప్రతాపసింగువారితో సహాధ్యాయుడనుగా ఉండి III ఫారంలో చదువుచుండేవాణ్ణి. ఇదుగో! ఇది నాకు నావిద్యార్థిదశలో శ్రీమదానందగజపతిమహారాజావారిచే బహూకరింపఁబడిన గ్రంథము.

ఇలాంటి నాబాల్యదశనుంచి నాకు నారాయణదాసును బాగా తెలుసును. అతని వంశ పూర్వులవృత్తాంతం ఏమీ తెలియరాదు. ఆతనితండ్రి వేంకటచయనులు బాల్యాదిగా మనదాసు మంచిమేధావి అనిపించుకొన్నాడు. కావ్యనాటకాలు చదివినాడు - వేదం కూడా చెప్పుకుంటూ ఉండేవాడు. 14 ఏళ్లవాడయ్యేక ఇంగ్లీషు నేర్చుకోవాలని ఇంగ్లీషు స్కూలులో విద్యార్థియైనాడు. మెట్రిక్యులేషనులో ఉత్తీర్ణుడైనాడు. అప్పుడు శ్రీకాకుళం

పరీక్షసెంటరు. తరువాత హరికథరచనమందు ప్రవేశించినాడు. అంబరీషచరిత్ర ధ్రువ చరిత్ర రచించి కథలు చెప్ప నారంభించినాడు.

ఆనందగజపతివారినిగూర్చి 1893-1897 మధ్యకాలములోని ముచ్చటలు నాకెన్నో జ్ఞప్తి వస్తూవుంటవి. అప్పటి అత్తరువులు - అద్రస్సులు - అప్పటి హిందూస్థానిగాయకులలో మన్మత్‌ఖాన్ - మవుబత్‌ఖాన్ ఈలాంటి విద్వాంసులవైఖరులు - అప్పటి మతత్రయవివాదలు శ్రుతివిచారణపద్ధతులు వీణ వేంకటరమణదాసుగారి వీణాసాధన - దేశీయవీణలో కర్రి పద్మనాభస్వామిగారి ప్రతిభ - రుద్రవీణలో కవిరాయణ లక్ష్మీనారాయణగారి సమర్థత - కలిగొట్ల కామరాజుగారి సంగీతప్రతిభ - ముదుంబ నరసింహాచారిగారి భాషావైశద్యము - మండవారి సంస్కృతాంధ్ర కవిత్వము, కొల్లగారి శామశాస్త్రిగారి ధర్మశాస్త్రాంధ్రీకరణము - ఇవన్నీ తలంపుకువస్తే ఏరాజరాజనరేంద్రుడో ఆనందగజపతి ఐ అవతరించేరని అనిపింపదగ్గ ఉత్కృష్టత నేను కన్నులారచూచి ఆనందించియున్నవాణ్ణి.

మొదటలోనే నారాయణదాసు హరికథకుడు కాడు. ఆదిని అతనికి హరికథ అంటే ఏమిటో తెలిసేదారిలేదు. దివాన్ జగన్నాథరాజుగారి హయాములో కుప్పుసామి నాయుడు ఇక్కడ హరికథ చెప్పిఉన్నాడు. అది మనదాసు విన్నాడు - అదిమొదలు హరికథవృత్తిని చేపట్టవలె నని శపథంపట్టి అందులో ఉత్తీర్ణుడైనాడు.

సంగీతమధురం లోకే
హరినామం తతోధికం-

ఇలాంటివెన్నిటినో పఠిస్తూ ఆతఁడు హరికథాప్రచారకుడై కీర్తికెక్కినాడు. ఆతడు ఆంధ్రపత్రిక ఉగాదిసంచికలో హరికథనుగూర్చి ఒకవ్యాసం వ్రాసిఉన్నాడు. అందులోనిపద్య మిది. (అని ఒకపద్యం చదువబడింది.) అతనికి బ్రహ్మలక్ష్యం లేదు. ఎన్ని బిరుదావళులో ధరించినాడు. "తొంగున్నావా తొంగున్నట్టుంటున్నావా" అని ఇలాంటి అవాచ్యాలనుకూడా సభకెక్కించి మహారాక్షసుడంత గట్టితనంగా ఉంటూఉండేవాడు. చాలాగొప్పవాడు. 80ఏళ్లుజీవించిన చిరంజీవి. 1645 జనవరి 2-తేదిన దివంగతుడైనాడు. (అని చిత్రపటావిష్కరణ మొనర్చి కూర్చుండిరి; సభలో చప్పటులు) శ్రీ. కే. ఆర్. సుబ్రహ్మణ్యన్‌గారు చిత్రపటములను రెంటెని తయారుచేసిన ఆర్టిస్టు బరంపురంవారని చెప్పి శ్రీ యన్. శ్రీనివాసరావుగారిని వేదికపైకి రావించి చూపిరి.

అటుతరువాత శ్రీ టి. వి. సుబ్బారావుపంతులుగారు లేచి ఆంగ్లోపన్యాసములందు ప్రకటితమయినట్టి వ్యాసమును జదివి ప్రస్తుతం ప్రిన్సిపాలుగానున్న శ్రీ ద్వారం వేంకటస్వామినాయఁడుగారి చిత్రపటావిష్కరణము కరతాళధ్వనులు చెలరేగుచుండగా ఒనరించిరి.

పదంపడి శ్రీ. కే. ఆర్ - సుబ్రహ్మణ్యన్ యం. ఏ గారు శిల్వరుజూబిలీకమిటీకి శ్రీమహారాజావారు రు 3000 - లు విరాళమిచ్చుట శ్రీ కుమారీ అలకరాజేశ్వరీవారు



KHAN BISMILLAH KHAN OF BENARES

ఋప్య 1500 – డొనేషను ఇచ్చుట వివరించి ఆపె వ్రాయించిన లేఖను జదివిరి. ఇట్లే పెద్ద పెద్ద మొత్తము లిచ్చిన శ్రీమంతుల నెల్లరిని సభవారికి వినిపించిరి. ఆ జాబితాను అనుబంధమునందు చూడఁదగును. ఇప్పటికి గం 10_30. డాక్టర్ వై. వి. రమణమూర్తిగారు లేచి ఇమ్మహోత్సవాభినందనముగా దేశీయప్రముఖులనుండి అందుకొన్న మెస్సేజస్ కట్టలోని గొన్నిటిని సభవారికి వినిపించిరి. 10 నిమిషములలోనే ఆపనిని వారు ముగించి విరమించిరి.

తరువాత ఉస్తాద్ బిస్మల్లాఖాఁ సంగీతకచ్చేరి

రజతోత్సవ – ద్వితీయదివస కార్యక్రమము. పరిషన్నిర్మాణము:- ది - 20-11-1945.

మంగళవారం-ఉదయము సరిగా 9 గంటలకు కార్యారంభమైనది. మొదటిరోజుకంటె మిన్నగా మహోత్సాహమున సభావరణమంతయు ప్రేక్షకులతోఁ గ్రిక్కిటలాడుచుండెను. అంతట-శ్రీరామపరమైన ధ్యానశ్లోకమును శ్రీకట్టా ఉమామహేశ్వరరావు B. A., B. Ed గారు గేయతన్మయత కందిచ్చిరి. పిమ్మట శ్రీమహారాజాంగ్లకళాశాల-ఉపాధ్యాయులు – ఒకరు – సంగీతపరిషత్తు Academy of Music వంటి సమున్నతసంస్థ ఆంధ్రదేశమునకు లేకుండుట శోచనీయమనియు, కళింగరాజధాని యగు విజయనగరమున గానసభలు జరిపి సంగీతవిద్యకు అదరాభిమానంబు లేర్పడునట్టి ఏర్పాటు చేయవలెనని – పెక్కండ్రయభిలాషగా నున్నదనియు-ఇచ్చోట సంగీతకళాశాల ఉండి గానసభపద్ధతి లేకపోవుట గొప్పకొఱతయని భావింపక తప్పదనియు విపులముగా ఉపన్యసించిరి. శ్రీ. టి. సుబ్బారావుగారి వంటి సంగీతలాక్షణిక శిఖామణులయొక్కయు, శ్రీ దివాఁ బహదూరు కొమ్మిరెడ్డి సూర్యనారాయణమూర్తిగారివంటి గానకళాపోషకాగ్రణులయొక్కయు – సలహాలను ఊతఁగాఁ గైకొని ఎకాడమీ ఆఫ్ మ్యూజిక్కు – స్థాపనచేయుదమని యీమహాసమావేశముయొక్క-ఉద్దేశమనియు ఆకర్షణీయమైన వాగ్ధోరణిలో నచ్చఁబల్కిరి. ఇట్టి పరిషన్నిర్మాణము విషయములో ఇంతవఱకు కాకినాడ గానసభానుభవము గల శ్రీసూర్యనారాయణమూర్తి గారి సలహాలు – ప్రోత్సాహోద్దేశములు గైకొనుచుంటిమనియు శ్రీ. టి. వి. సుబ్బారావు గారిని పరిషత్ – నిర్మాణమునకై యేర్పడిన యీసభకు అధ్యక్షులుగా రావించుటకు శ్రీ సూర్యనారాయణమూర్తిగారు ఇచ్చిన హెచ్చరిక-మూలకారణమై యున్నదనియు – సభవారికి విశ్రుతపఱచిరి. అంతట శ్రీ ద్వారం వేంకటస్వామినాయఁడుగారు సభా వేదికపై నిలువఁబడిరి. శ్రీ టి. వి. సుబ్బారావుగారు అధ్యక్షపీఠమును సమీపించిరి. అప్రక్కనే శ్రీ సూర్యనారాయణమూర్తిగారును ఆసీనులై యుండిరి. ఈయిరువురికిని మెడలో హారములువైచి శ్రీ వేంకటస్వామినాయఁడుగారు ఆతిథ్యగౌరవము నెఱపిరి. ఒక్కుమ్మడిని చప్పట్లదండలు కోలాహలమొదవించి సభావరణకంఠము నలంకరించినవి. ఈ రీతిగా ద్వితీయ దివసోత్సవోత్సాహమునకు ఆరంభదశ యేర్పడినది.

శ్రీసంగీతకళానిధి - టి. వి. సుబ్బారావు బి. ఏ., బి. యల్ గారు (మదరాసు) అధ్యక్షపీఠ మలంకరించిరి. ఆంగ్లమున వారు ఉపన్యసించిరి:-ఆయుపన్యాసము ఆంగ్లప్రకటనమునందు చూడఁదగును.

అధ్యక్షుల ఆంగ్లోపన్యాసము ముగింపఁబడఁగానే వారు సముచితాసనాసీనులగుటయు సభలో హర్షధ్వానములగుటయు పిదప శ్రీ నారాయణమూర్తి నాయఁడుగారు ఉపన్యసింపఁ బూనిరి. కరతాళధ్వనులమధ్య లేచి నిలువంబడి శ్రీ సూర్యనారాయణమూర్తిగారు ఇట్లు ఉపన్యసించిరి:—

అధ్యక్షా! సంగీతకళాభిమానులారా!-మనదేశంలో సంగీతానికై పరిషత్తు వకటి ఉండడం ఆవశ్యకతమై వున్నది. మన అధ్యక్షులు ఎకాడమీప్రాముఖ్యత అవిధానం అంతా తెలియబరచి వున్నారు. అలాంటి అనుభవంఅంతా వారికి ఉండదగినటువంటి యకాడమీ చెన్నపట్నంలో వుంది. ఆంధ్రదేశంలో లేదు. కాకినాడలో సాహిత్య పరిషత్తు వుంది. దాని ఆరంభదశనుంచి నాకు ఆ తెలుగూ యకాడమీతో అంతోఇంతో సంబంధం ఉంటూవస్తున్నది. సంగీతపరిషత్తుకూడా ఉంటే బాగుండునని నాకు అప్పటప్పట స్ఫురిస్తూవచ్చింది. గానసభ యేర్పాటుచేసి నడిపిస్తూవస్తూవుండడం వల్ల అప్పటప్పట ఏవిద్వాంసులతోనైనా ప్రసంగించడం సందర్భంలో పరిషత్తు లేనిలోపం మా మాటల్లోకి వచ్చేది. ఈయభిప్రాయాన్ని బలపరిచేవారు ఎంతమంది వున్నప్పటికిన్ని క్రియలో దాన్ని నిర్వహించడమనేది మాటల్లో పనికాదు-సామాన్యమైన పనిన్నికాదు. ఏలాగైతేనేం యెకాడమీ ఆరంభానికి మాకాకినాడలో సాధ్యంకాలేదు. సాగింపలేక పోయేము. విజయనగరంలో ఎకాడమీ సాగింపబడడముకు ఎక్కువగా సదవకాశాలు ఉన్నాయి. ముఖ్యంగా మహారాజావారి ప్రాపకంవల్లనే ఎకాడమీ సాగింపబడడం సాధ్యమవుతుంది. ఇది మొదటినుంచి ఆంధ్రదేశంలోకల్లా విద్యలపేరిట పేరుగడించిన సెంటరు. అలాంటప్పట్లో ఎకాడమీ ఇక్కడనే స్థాపింపబడితే - దాన్ని ఇక్కడ జయప్రదముగా సాగించడం సాధ్యం. అందుకు అవసరమైన యితరసాహాయ్యాలన్నిటివి యితరప్రదేశాలనుంచి పొందనూవచ్చును. అయితే ఎకాడమీఅంటే సంగీతసభకాదు - దాని ఉద్దేశాలు సంగీతలక్ష్యలక్షణాలు రెండింటినికూడా పోషించడం - సమన్వయం చేయడం. ఆలాంటిసందర్భం అంతా అధ్యక్షులు విశదీకరించి వున్నారు. దేశమంతటినుంచిన్ని యెకాడమీకి సాహాయ్యం లభిస్తుందని - నాకు నమ్మకం వుంది. ప్రయాసంపొంది రీసెర్చివర్కు జరిగింప దగివుంటుంది. ఖర్చు జాస్తిగా భరింపవలసిన్ని వస్తుంది. చాలాగ్రంథాలు అచ్చుపరిపింపబడి దొరుకుతున్నాయి. మాన్యుస్క్రిప్టువంటి సాధనసామగ్రికూడా చాలా దొరుకుతూవుంది. ఎంతో గ్రంథం స్వరపరిపించి అచ్చువేయించడం లాంటిపని విధిగా నిర్వహించదగివుంది. ఈపనికి చాలామంది విద్వాంసుల విద్వత్తును సాహాయ్యంగా పొందాలి. అది వారియొక్క బాధ్యతే అనిన్ని వారున్ను భావించి తోడ్పడాలి. ద్రవ్యం చాలా హెచ్చుగా కావాల్సి

ఉంటుంది. ఆ ప్రయత్నాలన్నీ యెకాడమీన్ని స్థాపించి మరీ సాగింపదగ్గవి. ఈ వేళ మొదటి ఉపన్యాసకులు గానసభలాగు సంగీతకచ్చేరీలు కావాలని సెలవిచ్చారు. అలాంటి సంగీతకచ్చేరీలకోసమని ఈపట్నంలో గానసభ ప్రారంభం - ఇక్కడివారలు చేసియే వున్నారు-ఇదివరలోనే - చాలాకాలంక్రిందట నేను దాని వోపెనింగుకోసమై ఆహ్వానింపబడి వస్తిని. గోవిందసామిపిళ్లె వయొలిన్ కచ్చేరీ - ఇంకా చిత్తూరి - ఇలాంటివారి - వీరి - అగ్రగణ్యమైన సంగీతకచ్చేరీలతోనే ఆనాడు గానసభ యిక్కడ ప్రారంభం ఐవుంది. అయినా ఒక్కఏడాదితోటే అది సమాప్తంకూడా కావడం జరిగిందనుకుంటాను - (చిఱునవ్వు) ఇక్కడే కాదు-సంగీతకచ్చేరీలకోసమని ఆసక్తిన్ని గానసభలను స్థాపించుదామన్న వుద్దేశమున్ను మనఆంధ్రదేశంలో సర్వత్రా ఉంది. తెలుగుజిల్లాలలో అక్కడా యిక్కడ ప్రతిచోటా గానసభలు పుట్టడం జరుగుతోంది - పోవడంకూడా ఆమరుచటిరోజునే జరుగుతూఉంది - ఏలాగోనూ కాకినాడలోనే ఇప్పటికి 41 సంవత్సరాలనుంచి నడిపింపబడుతూ వస్తూవుంది. అక్కడైనా నిరుత్సాహం కలుగుతూ వస్తూఉంటుంది. టిక్కట్టు శిష్టం పెట్టి ఉన్నాము. నిజంగా సంగీతానికి టిక్కట్టు శిష్టం మేలైనపని కానప్పటికీ - హద్దుకోసం - పెట్టవలసివుంది. లిమిట్ చేస్తేనేగాని సాగించడం సాధ్యపడదు. దాని ప్రారంభదశలో అభిమానస్థుల్ని చేపట్టుకున్నాం - చందాలు వేయిస్తిమి - ఉచితకచ్చేరీలంటే రావడానికి సంకోచించేవాళ్లు కొందరుంటారు. టిక్కట్టు పెడితే కొని రాజాలని వాళ్లూ చాలామంది వుంటారు. ఎవరిపట్ల ఏరీతి తగునో యోచించి సంగీతాభిమానులను సమకూర్చుకోవాలి. ఏలాగైనప్పటికిన్ని గానసభలు జరిపించడానికి ఖర్చుజాస్తి. అప్పటప్పట మాకూ నష్టమే తగులుతూ వచ్చింది. చందాల శిష్టంలో అలాంటి నష్టాన్ని భర్తీ చేసుకోవలసి వచ్చేది - నష్టం భరించాలని భారీ ఉద్దేశాలుగల మెంబర్లు కొందఱుచేరి - కష్టనష్టాలు భరిస్తేనేగాని గానసభలు సాధ్యపడేవి కావు. ఈ నలభై వక్కసంవత్సరాల నుంచీ మాకూను పదిహేను - ఇరవై సంవత్సరాలు కచేరీలు నష్టంమీద నడిపింపబడ్డవి. అందుకు అనుభవం చాలా ఉండవలెను - విద్వత్తుకోసమే కచ్చేరీలు అన్నీ జరిగిస్తే ధనం జాస్తిరాదు - ఖర్చులు జాస్తీవా - తప్పదు. లాభం పొందాలంటే చేయింపదగ్గ కచ్చేరీలు అవివేరు. గానసభలో అన్నిన్నీ అలాంటివే ఏర్పాటు చేయిస్తే పేరు ప్రఖ్యాతులురావు - ఇలాంటి అనుభవాలతో ఉండడంబట్టి - ప్రబోధం కలిగించడముకు నాకు వీలు కలిగివుంది. విద్యార్థులికి పాటకులికి విద్వాంసు లన్నవారికి మా గానసభలో ఫ్రీయేర్పాట్లు చేస్తిమి. ఇలాగ ఎన్నివిధాలో వృద్ధినిమిత్తం యోచించి యోచించి ఏర్పాట్లు అమలుజరిపిస్తున్నాము.

ఇప్పుడు దేశంలో సంగీతవిద్య కొంత నాగరకదశ పొందింది. నాబాల్యం అప్పట్లో ఎవరైనా సొనాయి వాయిస్తే వినవలసి వచ్చేది - ఎంతో కర్ణకఠోరంగా ఉండేది. మద్రాసు వెంపుకు పోయినప్పుడు ఆనందంగా వింటూ వచ్చేవాణ్ణి. ప్రత్యేకంగా ఎక్కడకైనా వెళ్లి కూడా వినాలని అనిపించేటంత ఆకర్షణీయంగాను ఉండేది. కాకినాడలాంటి పట్టణంలో

సన్నాయికి - మదరాసువెంపు సన్నాయికి నాచిన్నతనంలో ఎంతో తేడా చూస్తూవుండడం బట్టే మొదట్నుంచీ మనదేశంలో సంగీతవిద్యకు అభివృద్ధిమార్గాలు అవసరం వున్నాయని అనుకుంటూ వుండేవాణ్ని. నేను బాల్యంలో సంగీతవిద్యలో కృషి చేయడముకు కొంతకాలం వీణ చేపట్టివున్నాను. ఇప్పటికప్పుడే నలభైసంవత్సరాల క్రితంమాట యిది. నానాట వృద్ధాప్యంవచ్చినా అప్పటి కృషివల్లనే నాకు సంగీతాభిరుచి లభించడమునకు కారణమైవుంది. ఏపని జరిగించడము నాకు ఇంక సాగడం కష్టం. Old age Sickness బాధిస్తూ వుంటవి. నాబాల్యంలో తరుచు మదరాసు వెళ్లడమున్న - మెడ్రాసులో అప్పుడు కృష్ణగానసభ ఉండేది - మెంబర్లకి సంగీతంవిని ఆనందించడము అక్కడఉన్న సదుపాయాలన్నీ చూస్తూ వచ్చేవాణ్ని. వారం వారానికీ - పదిహేనురోజులికీ అక్కడ కచ్చేరీల యేర్పాట్లు ఎన్నో ఉన్నాయి. అప్పట్లో నేఆలాంటి వుత్సాహంతోటి వారితోటి వీరితోటి నేను ప్రసంగిస్తూ వచ్చే వాణ్ని. పోలవరం జమీందారు మాప్రసంగాల్లో ముఖ్యుడు - ఫ్రీపెట్టిచూస్తిమి. ప్టి)క్ట్గా అంతా టిక్కట్లుపద్ధతి మంచిదికాదు. కేవలం ఫ్రీపనికిరాదు. గాయకులకు విద్యార్థులకు ఫ్రీ ఉండాలి. ఆఫ్రీలు నడిపించడంలో కాసస్సుగాను ఉండాలి. గానసభలు-సంగీత కచ్చేరీలు నడిపించుదామన్న ఉద్దేశాలున్నవారు తొందరపడి ప్రారంభించడంవల్ల ప్రయోజనం వుండదు- "Be careful" అని నేను అనాలి. బరంపురంలో ప్రారంభం అయ్యేయి - బందరులోను గుంటూరులోను రాజమండ్రిలోను గానసభలు ఆరంభింపబడకపోలేదు - విశాఖపట్నంలో కూడావుంది. కొంతనయం. ఇద్దరో నల్గురో ఏపదిమందో ఏకీభవించి నష్టం భరింపగలమని అనుకుంటేనేగాని అది సాధ్యం అయ్యేపనికాదు. తరుచుగా ఏటేటా ఎన్నిటిక్కట్లమ్మినా ప్రతియేటా నాల్గువందలో మూడువందలో మేము నష్టమే కళ్లచూస్తున్నాం. ఏవో తంటాలు పడుతున్నాం. 41 ఏళ్లు జరిగింది. దానికి వకభవనం నిర్మించాలని చిరకాలంనుంచి ఉద్దేశం వుంది. సంగీతపు స్కూలుకూడా ఉంచాలనే ఉద్దేశంవుంది. ఏదో కొంత ఆధారం—చేపట్టి వుంచేను. దైవానుగ్రహంవల్ల త్వరలోనే ఏర్పాటుకావచ్చు. ఏపనికైనా ప్రారంభంలో ఎక్కువకష్టం పొందవలెను. కాకినాడలో ప్రతిమాసంలోను సంగీతపుకచ్చేరీ ఉండేలా చేద్దామని తలిస్తిమి. ఏడాదికి ఒక్కసారే నడిపిస్తున్నాం-చాలా అట్టహాసంచేస్తేనేగాని జరుగవు. మాసంవారీగా ప్రతినెలా పెడితే టిక్కెట్లు కొనేవాళ్లు సన్నగిల్లుతారు. సంవత్సరానికి వక్కసారి అనడంలోను వ్యత్యాసం హెచ్చే అనిపిస్తుంది. ఏనాల్గు మూడుమాసాలకో వక్కసారి కచ్చేరీలు జరిగిస్తూవుంటే ఒక్కమోస్తరుగా మనదేశంలో సాధ్యంగావుంటుంది. మధ్యే మధ్యే సామాన్యులికి కచ్చేరీలు అవకాశంయిచ్చి విద్యలో కృషి చేసేవాళ్లకు ప్రోత్సాహం యిస్తున్నాం. పెద్దపెద్దవాళ్లనీ పిలుస్తున్నాం. కచేరీ సామాన్యంవితే ఆకర్షకం వుండదు. పెద్దకచేరీ యేర్పాటు చేయాలంటే రు 1000 అవుతుంది. ఈ కాలంలో అన్నింటికీ ధరవరలు పెరిగిఉన్నట్లే కచ్చేరీ విద్వాంసులమీదకూడా ధర పెరిగింది. రెండువందల రూపాయల విలువలో వుండేవారు ఆఱువందలు - ఏడువందలదాక పెంపకం అయ్యేరు.

అయినా ఆతాహతుకూడా వారిలో పెరిగిందనే అనాలి. అన్నిటికీ ధరలు తగ్గినప్పట్లో విజయనగరంలో పెద్దసంగీతకళాశాల వున్నది. అనేకమంది విద్వాంసుల ప్రోడక్షను ఏర్పడితే - ధరలపోటీ తగ్గుదలలోకి రావచ్చు - నా చిన్నతనంలో సంగీతం వినాలంటే మద్రాసుకు పోవాలి, లేదా విజయనగరానికైనా రావాలి అన్నట్లు వుండేది. ఇక్కడ విద్వత్సంప్రదాయం అంతాను - చివరిమాటకి నేనుచెప్పే దేమంటే - దేనికైనా మన ఆంధ్రులలో ఉండుకున్న పెద్దలోపం ఏమిటంటే ఆరంభశూరత్వం - ప్రారంభం కొద్దిలో - ఉండి అదియే క్రమవృద్ధిలోకి వచ్చేటట్లు చూస్తూవుండాలి. ఏపనిచేసినా అలా చేస్తూవుండాలి. ఇలాంటి పనులుకి అందరూ ధనసాహాయ్యము చేస్తూ తోడ్పడుతూ సలహాలు ఇవ్వదగ్గవారు సలహాలిస్తూ తోడ్పడుతూ ఉండాలి.''

అని ముగించి ఉపన్యాసకులు తమకుర్చీని సమీపించినారు - సభలో కరతాళధ్వనులు - మరల - వారిట్లు ఉపన్యసించినారు :—

''మనదేశంలో ఈలాంటి బాధ్యతల విషయంలో ఇంకా కొన్నిలోట్లు చెప్పాలని అనుకున్నాను - అందువల్ల కొందరికి కష్టంగా ఉంటుందని మానివేస్తిని''—

ఇంతటితో శ్రీ సూర్యనారాయణమూర్తి నాయుడుగారి ఉపన్యాసము ముగింపునకు చేరబడినది. వారు సముచితాసనాసీను లైరి. తరువాత ఉపన్యాసకులుగా అధ్యక్షుల వారిచే శ్రీ పిరాట్ల శంకరయ్యగారు ఆహ్వానితులైరి. వారీక్రిందిరీతిగా ఉపన్యసింపదొడగినారు.

''యో సౌ ధ్వని విశేషస్తు
శ్రవణేంద్రియ గోచరః
రంజకో జనచిత్తానాం
స స్వర ఇత్యభిధీయతే.''

అని పెద్దలు శాస్త్రంలో వక్కాణించియున్నారు. ఈశ్లోకానికి అర్థం ఏమిటంటే - కుక్కలకు నక్కలకు ఇలాంటివాట్లన్నింటికి స్వర రహితధ్వను లున్నాయి. అందులో శ్రవణేంద్రియ గ్రాహ్యత్వాత్ - వినేవారికి రంజన కలిగేధ్వని ఏదివుందో ఆధ్వని విశేషానికే స్వరం అని పేరుంది.

''శ్రుత్యనంతర భావియః
స్నిగ్ధోనురణ నాత్మకః''
''స్వతోరంజయతి శ్రోతృచిత్తం
సస్వరం - ఉచ్యతే-''

అనికూడా అన్నారు పెద్దలు - శ్రుతి అనేధ్వనియొక్క అనంతర భావియము.''

"విజయనగరం మహారాజులుండే రాజధానీ నగరం అని ప్రఖ్యాతి ఏర్పడివుంది. సంగీతవిషయములో తంజావూరి మహారాజులయొక్క ఖ్యాతిని వింటూవచ్చేము, ఇక్కడా మన ఆంధ్రదేశానికల్లా విజయనగరం అంటే తంజావూరులాగంటిదే అనిప్రసిద్ధి చెందివుంది. ఇక్కడ ఈసంగీత పాఠశాలను స్థాపించివున్నదినాల్లో ఇదివరకు వకసారి వచ్చివున్నాను. కానుకుర్తి బుచ్చిబాబుగారు ఇంకా సంస్థానపు ఉద్యోగస్థులు మరికొందరూ అప్పట్లో ఈ సంగీత పాఠశాలను శ్రీ మహారాజావారితో విన్నవించి స్థాపింపజేసే యత్నంలో వున్నారు. నేనున్ను శ్రీ కానుకుర్తి బుచ్చిబాబుగారు ఆహ్వానిస్తే వచ్చియున్నాను. నన్ను ఉపాధ్యాయుణ్నిగా నియమించేయత్నం జరిగివుంది. కాని అట్టిపని సాధ్యం కాకపోయింది. అప్పట్లోనే శ్రీ వేంకటస్వామినాయుడుగారిని శ్రీ మహారాజావారు ఇక్కడ అప్పాయింటు మెంటు చేయించివున్నారు. ఈపాఠశాలను లోకోపకారార్థంగా శ్రీ మహాప్రభువులు నిర్మాణం చేయించివున్నారు. అందుకు వారికుటుంబం ఆశీర్వచనపాత్రులు - దేశమంతా శ్రీ మహారాజ కుటుంబమునకు కృతజ్ఞతతో ఉండదగ్గ ఉత్కృష్టకార్యం జరిగింపబడ్డది. ఇలాగే - ఇదుగో దయచేసివున్నా రిక్కడికి - శ్రీ కొమ్మిరెడ్డి సూర్యనారాయణమూర్తి గారు - వారు సంగీతంకోసం అవతరించిన మహాపురుషులని అందరం చెప్పకుంటూ వుంటాము. గానసభలు పెట్టించి దేశంలోవుండే విద్వాంసు లందర్నిన్ని దక్షిణాది విద్వాం సుల్లో ఎన్నికయిన వాళ్లనీ రప్పించి సంగీతకచ్చేరీలు చేయిస్తూ వుంటారు-మహానుభావులు. కాకినాడ గానసభఅంటే అందరికీ అహ్లాదం - గౌరవం ఉంది.

(సభలో మిన్నుముట్టేటట్లు కరతాళధ్వనులు) ఈ సంగీతకళాశాలలో చాలా మంది విద్యార్థులు విద్యనేర్చుకుంటున్నారు - నేనున్ను మొదటినుంచిన్ని సంగీతమును అనేకమంది విద్యార్థులకు నేర్పుతూ ఉన్నవాణ్ని - కొన్నిచోట్ల పాఠశాలలు పెట్టిన్ని పెట్టించేయత్నంలో ఉండేవాణ్ణి. ఈసంగీతకళాశాలలో విద్యావంతులైనవారు దేశదేశా లలో పరువుప్రతిష్ఠలు పొందుతూ ఉన్నారు. ఇక్కడి విద్యఅంతా పూర్వసంప్రదాయం చెడ కుండా నేర్పబడుతూ ఉండడంవల్ల మావంటివాళ్ళకు ఆనందంగా ఉంది. ప్రస్తుత సంప్ర దాయంఅంతా ఏదోమిడిమిడిజ్ఞానంగా ఉంటూఉంది. నాటకాలపాటలు, సినీమాసాంగులు- హరికథపద్ధతులు, రేడియోగమ్మత్తులు-గ్రామఫోనుకృతులు, ఈలాగ దేశంలో ఏదోవ్యవహార కాలుగా సంగీతవిద్య పేరు వ్యాపిస్తూ ఉంది. అయినప్పటికి అందులో చాలమంది గాయకులికి నిజంగా కాకలీనిషాదం ఏలాపట్టాలో మరేయే నిషాదస్థానాలు ఏలాగు ఎక్కడపట్టాలో జ్ఞానం అమరడంకు సాధనసంపత్తి తక్కువగా ఉంది. వాళ్ళకు నాల్గురాళ్లు ఏదోయిందాన సంగీతం పేరుచెప్పి వస్తోందిగదా పని గడిచిపోతూంది అన్న ఉబలాటమేగాని శాస్త్ర జన్యజ్ఞానం అంటేను సంప్రదాయరహస్యాలంటేను అలాంటివి తెల్సుకుందామన్న తితీక్షా తక్కువగానే ఉంటూఉంది.. ఇక విద్వాంసుల్లోనూ లాగిపీకి-తుదకు సంగీతంయొక్క నిజమైన ఉద్దేశానికి విరుద్ధం ఇలాగ సంగీతభ్రష్టత ఎందర్లోనో కనిపిస్తూఉంది. గురుముఖతః నేర్చు

కున్నట్లయితే-అసత్సంప్రదాయాలు నేటు. అలా నేర్చిఉండేవారు తక్కువే ఉండీనప్పటికి అలాఉన్నచోటు బాగుండుతూను వుంది.

నేను ముత్యాలపేట త్యాగయ్యగారివద్ద రైలుటేషనుజిల్లో తిరిగి విద్యనేర్చుకున్నవాణ్ని. ముత్యాలపేట త్యాగయ్యగారంటే వీణ కుప్పయ్యగారి కుమారుడు. నిజంగా చూడండి. ఆ త్యాగరాజుగారి శిష్యులమని చెప్పుకునేవారేరి?''

''పమరీగా గారిసరీ'' (దర్బారు) (అనిపాడి గమకరాహిత్యత చేసియును-గమక సహితముగా పాడియును ఉపన్యాసకులు లక్ష్యమునకు లక్షణతోఁగూడిన గమకశుద్ధి చూపు ప్రయత్నము చేసిరి) పిదప-

అధ్యక్షులు శ్రీ టి. వి. సుబ్బారావుగారికి సంగీతలక్షణములో హెచ్చుగా పాండిత్యమున్నది. వారు మదరాసులో మ్యూజిక్కు ఎకాడమీలోగూడ పేరుకెక్కిన పండితులు. నేను అక్కడకు వెళుతూ వస్తూ 12 సంవత్సరాలనుంచి పరకాయిస్తున్నాను. అకాడమీద్వారా దేశంలో సంగీతలక్షణజ్ఞానం బాగా విరివిగా వ్యాపిస్తూవుంది. మన దేశంలో కూడా అలాగంటిపరిషత్తు ఏర్పడివుండడం చాలాఅవసరం. ఎంతో మంచిపని. స్థిరంగా ఉండే ఏర్పాటు చేయవలసివుంటుంది-ఎన్నో మఖలోపుట్టడం-పుబ్బలోపోవడం జరుగుతూ ఉంది-అసలు ''నాదోపాసనయాబ్రహ్మం'' అన్నట్లు అది సర్వమోక్షసాధనము. (కరతాళధ్వనులు) తరువాత కె. వి. నారాయణశర్మగారి ఉపన్యాసమైనది-చూడుడు అంగ్లము. తరువాత శ్రీరామతీర్థమునుండి యేతెంచిన శ్రీభాష్యకారులు అను పండితోత్తములు శ్లోకత్రయమును అధ్యక్షుల యనుమతింబడసి యీక్రిందిరీతిగా పఠించిరి:—

శ్లో. రామస్సీతా సమాశ్లిష్ట స్సామగానప్రియః ప్రభుః
రామ గానకళాశాలాం చావ్యాదా చన్ద్రతారకమ్॥

శ్లో. విజయరామనృపేణ సుకల్పితా
విజయరామ నృపేణ సరక్షితా
విజయరామ కళాలయసజ్జితా
విజయరామ కటాక్షిత ఏధతామ్॥

శ్లో. ఇయం గానకళాశాలా ప్రాప్యశోభాం మహాఃపునః
శాశ్వతం రాత్నంతథావర్ష సాహస్ర మనుభూయతామ్॥

వి. కం. గో. శ్రీభాష్యకారః
శ్రీరామతీర్థమ్

తరువాత శ్రీ వి. బ్రహ్మాజీరావు బి. ఏ. బి. యల్ గారు శిల్వరుజూబిలీకి వచ్చిన విరాళములను మరికొన్నిటిని సభకు నివేదించిరి. అవి విరాళములజాబితాలో చూడదగును.

ఈతరువాత మ్యూజిక్-ఎకాడమీ నిబంధనావళిని సభలోఁ జదివి వినిపింపవలసి యుండఁగా అందులకై అధ్యక్షులు అయ్యావశ్యకతను నిరూపించిరి. సభానిర్వాహకు లందులకై తమలోఁదాము కొంతవడి సంప్రదించుకొనిరి. నిబంధనావళినిగూర్చి శ్రీమహారాజా వారి అనుమతి బడయవలసియున్నదనియు అది-వేఱొకప్పుడు బహిరంగపఱచు నేర్పాటుండు ననియు-తుదకు సభవారికి విశ్రుతపఱచఁబడినది. తరువాత సంగీతకళాశాలయొక్క- పూర్వ ప్రస్తుత విద్యార్థులకొఱకును తదితరప్రవీణులకొఱకును సంగీతపు గాత్రపుపాట (వోకలు) పోటీపరీక్షలు ఉదయం 11 గంటల పర్యంతము జరుపఁబడినవి. ఆ వివరములు అనుబంధములో బ్రకటితములైనవి. అంతటితో ఉదయపుసమావేశము సమాప్తి.

సాయంత్రము 5 గంటలకు శ్రీ విద్వాన్ చెంబై వైద్యనాథభాగవతారువారి గాత్రపుపాటగా సంగీతకచ్చేరి జరుపఁబడినది. శ్రీ ద్వారం నరసింగరావుగారి వయొలిను, శ్రీ కల్పాతి రామనాథన్‌గారి మృదంగము-శ్రీ ఆలంగూడి రామచంద్రన్‌గారి ఘటము.

10 వేలజనముండవచ్చునన్నంతగా సభ జయప్రదముగా జరిగినది. ఇట్లిది రెండవదివస కార్యక్రమము.

శ్రీ విజయరామగానకళాశాల-విజయనగరం రజతోత్సవము - తృతీయదివస కార్యక్రమము. ది-21-11-1945-బుధవారం.

నేటిదినమునగూడ సభావేదిక మొదలుగా యావత్సదస్సునుగూడ విద్వజ్జన శోభితంబై తనరుచుండెను. విదుషీమణు లెందఱో సభాస్థలియం దాసీనురాండ్రై యుండిరి. అంతట నిన్నటితరువాయిగావీణా, వాయులీన, గోటువాద్య,మురళీత్యాది జంత్రవిద్యలమీఁద పోటీపరీక్షలు జరుపునేర్పాటుండెను. ఈపరీక్షలకు సంగీతకళాశాలలోని పూర్వప్రస్తుత విద్యార్థులును తదితరులునుగూడ హాజరుకావచ్చుననుటచే ఎందఱోపరీక్షార్థులై వచ్చి నిరీక్షించుచున్నవారు. ప్రతిదినము సభలకును సంగీతపుకచ్చేరీలకును వేళకువచ్చి నిరీక్షించుచున్నవారిలో-విజయనగరం మెజిస్ట్రేటుకలక్టరు సి. ఏ. రామక్రిష్ణన్-దంపతులు, విజయనగరం సబ్ కలక్టరు వారికుటుంబమువారు. ఇట్లెందఱెందరో ఉన్నారు. అంతట పోటీపరీక్షలు జరుగనారంభమైనవి. అందలివివరములు అనుబంధమునఁ దెలుపఁబడినవి. మొదటిరోజు సాయంకాలమును-రెండవరోజు సాయంకాలమును జరిగిన సంగీతపుగచ్చేరీలు గాక బరంపురంనుండి యేతెంచిన దయాళ్ శరణ్ అనుయువకుని ఓరియంటల్‌డ్యాన్సు గతమంగళవారంరాత్రి ప్రదర్శితమైనది. హంటర్‌డ్యాన్సు-ప్రళయతాండవము అనుభాగములు ఆప్రదర్శనములో జనాకర్షకములై తనరారినవి.—

"నాదతనుమనిశం శంకరం నమామి మే మనసా శిరసా" అను త్యాగరాజకీర్తనములో శ్రీ ద్వారం భావనారాయణ (బాబు) రావుగారు జీ.యస్. రఘువీరన్ అను యువకుల ప్రార్థన మొనర్పఁబడినది. అటుతరువాత గం. 10-50 నిమిషములయినప్పుడు నందగిరి హనుమంతరావు అను 13 ఏండ్లబాలుఁడు ఈ క్రిందిరీతిగా సభలో పద్యములను పఠించెను. ఆతని బాలకవిత యిట్లున్నది:—

సీ॥ కార్తీకమాసాన కనులపండువ జేయు
చంద్ర చంద్రికఁబోలు ఛాయగల్గి
యజ్ఞానమనియెడి యంధకారముఁ బాప
శ్వేతవర్ణంబైన చీరఁగట్టి
వీణను చేకొని విద్యలరాజ్యముల్
పాలనచేయుచు ప్రభనుపొంది
నగుమొగంబులతోడ నరులపై కరుణను
ఘనముగా చూపించి కాంతినొసగి

తే-గీ॥ అమరవీథులఁ దిరిగెడి కమలనేత్రి
పూజలను చేయుచుండంగ పుణ్యవరులు
గాంచి యూరకయుండిన కరుణహృదయ
వేగ రావమ్మ యోవాణి విద్యలొసగ.

సీ॥ వార్తాతిగాంచిన వీణ నీ మోమాయె
మృదంగఫిడలులు మేటికంట్లు
కంజరీ ఘటములు ఘనముగా నీయొక్క
బాహుద్వయంబయ్యెఁ బద్మనేత్రి
పిల్లన గ్రోవినీప్రియమును గొన్నట్టి
హృదయంబుగ నమరె హేమవర్ణి
ఢోలుడప్పులు రెండు మేలుగా నీయొక్క
పాదద్వయంబయ్యె సాధుశీల

తే-గీ॥ సర్వభాషలు నీయవి సరసిజాక్షి
పాదములఁ బూజచేయు నీపాదదాస
బృందమును బ్రోవ రావమ్మ విద్యదాత్రి
కీర్తితో వెల్గుచుండు సంగీతమాత.

సీ॥ ద్వారము వెంకటస్వామినాయుడుగారు
మోముగా నమరెనో ముద్దుతల్లి
విఖ్యాతిగాంచిన వీణము రమణయ్య
కంఠంబుగా నమరె కన్నతల్లి
మద్దెల వాద్యకుల్ ఘనముగా నమరెను
పిల్లనిగ్రోవినీ పిరుదులయ్యె
గానశిఖామణుల్ కాలుసేతులుగాను
బడసితి వోయమ్మ పాఠశాల

తే-గీ॥ విజయనగరంబునందు నీవెల్గుచూపి
బాలబాలికల నిలను బాగుచేయు
యంతులేకుండగ భువిని యలరుచుండు
పాఠశాలను తల్లికి వందనములు.

ఉ॥ పాటల నేకముల్ ఘనిని బాగుగ వ్రాసి తెనుంగులోకముం
దీటుగఁ జేసినట్టి ఘనదీపము త్యాగయ యంచు బల్కెదన్
మేటి సుబుద్ధులందు నిల మేలనొసర్వగ చూచుచుండియుం
సాటిని గాంచ కుండెడటి శాంతుని త్యాగయ గొల్చివేడెదన్.

సీ॥ కోకిలసంఘాలు కూసెడి కంఠాన
పాటలఁ బాడెడి మేటిరాగి
సంగీతసారంబు సర్వంబు నెరిగిన
సహజసంగీతాల సాగరుండు
తెల్గులోకమ్ముకు వెల్గుచూపించిన
గానశిఖామణి కవులరాజు
నారాయణు డనెడి నామంబు దాల్చిన
యాదిభట్ల వరుడు సాధుజనుడు

తే.గీ॥ హరికథల నేర్పినట్టి యా మెరుపు వ్యక్తి
యాంధ్రలోకంబునం గల యంధకార
మును బాపినట్టి యా పుణ్యమూర్తి
స్వర్గసామ్రాజ్య మేలుచు సౌఖ్యముండె.

ఉ॥ వీనుల కింపుగా నిలను వీణను వాద్యము చెప్పుచుండియున్
మేనును బాగుగా మరమ మేటిసరాగములోడ వెల్గెడా
వాణికుమారుడైన గురువాద్యశిఖామణియైన యట్టి యా
వీణము వంశజున్ రమణు విద్యను పూజలు చేసివేడెదన్.

ఉ॥ ద్వారము వారియింట తనువారమునన్ జనియించి యొప్పచున్
నేరపమోఘమా ఫిడలు నేర్చి జగంబున కీర్తినొందియున్
భారతజాతికిన్ మహిత వైభవ మిచ్చుచు వెల్గునట్టియు
ద్వారము వెంకటేశు నిల బ్రహ్మకళత్రము గాచుగావుతన్.

క॥ తప్పులు గల్గిన పద్యము
లొప్పగ నే చదువనేర్ప నోర్వక యుంటిన్
తప్పులను చెప్పి వాటిని
తప్పించెడి శ్రోతలన్ని దయసేయగదే.

Nandagiri Venkata Hanumantha Rao,
V-Form, 'A' Division,
M. R. College High School,
Vizianagaram.

తరువాత యన్. రుక్మేశ్వరశాస్త్రి అను అంధబాలకుఁడు క్రిందిరీతిగాఁ గొన్ని పద్యములను వినిపించెను.

మ॥ కరుణాసాగరుఁడైన శంకరుఁడు సత్కల్యాణ సంధాయియై
చిరకాలంబతుల ప్రతాప విజయైశ్వర్యాయురారోగ్యముల్
వరదుండై యొసఁగుచున్ మహాయశముతో వర్ధిల్లగా జేయుచున్
పరమానందముతోడ నీనగరభూపాలున్ సదా బ్రోచెడున్.

సీ॥ ఘనమై త్రిలోకమోహనమై పవిత్రమై
దనరెడు విద్య గాంధర్వవిద్య
పశులకున్, ఫణులకు, పసిబాలురకును మో
దముఁగూర్చు విద్య గాంధర్వవిద్య
జ్ఞానదాయకమై ప్రశస్తమై ముక్తిసం
ధానమై వెలయు గాంధర్వవిద్య
పరమేశ్వరుని భక్తవరులకు నిరత మా
ధారభూత మది గాంధర్వవిద్య

గీ॥ వేయునగనేల గాంధర్వవిద్యవలన
మోడు చిగురింప శిలలను కరఁగఁజేయ
గలుగుదురు బుద్ధిమంతులు ఘనులు నట్టి
వారికొనరింతు నిదె నమస్కారశతము.

గీ॥ సుజనులు నుతింప పూసపాడ విజయరామ
గజపతినృపాలు డెలమి నీగానపాఠ
శాల నెలకొల్పె నదియు నీశానుకరుణ
ప్రథితమై యొప్పె నానందభరితమగుచు.

ఆ॥ అవని కీర్తిశేషుడైన నారాయణ
దాసవరుడు మును ప్రధానగురుడు
కాగ మించె పేర్మి గానకళాశాల
కదియు గాంచె దినదినాభివృద్ధి.

గీ॥ సరసగుణరాశి వేంకటసామినాయు
డతిదయాశాలి ప్రిన్సుపాలయ్యె నేడు
పాఠశాలకు రజతోత్సవంబు జరుప
విజయరామనృపాలుడు వెలసెనిపుడు.

గీ॥ బహుజనాహ్లాదమీ గానపాఠశాల
నెలమి పోషించు ప్రభువుల నిందిరేశు
డవని నాచంద్రతారార్క మమితయశము
నొసగి రక్షించు వెలయు నిత్యోత్సవముల.

N. Rukmeswara Sastry,
Veena Student-VI,
Music College, Vizianagaram,
(Vizag district)

తరువాత ఈ క్రింది శ్లోకములు చదువబడినవి. ఏతత్కర్తచే శ్లోకార్థ ముపన్యసింపఁబడినది.

శ్రీః

శ్రీ శ్రీ శ్రీ విజయనగర విద్యోతమానాయ విజయరామ సంగీతవిద్యా నికేతనాయ

రజతమహోత్సవసమయే

వాదపల్లి శేషావతారేణ సవినయముపాయనీకృతః

## పద్యరత్నగుచ్ఛః

1. శ్లో॥ సంగీతాలయ! భద్రమస్తు భవతే శ్రీ పూసపాడన్వయ
క్షీరాబ్ధీన్దుకరీన్ద్రరాజకరుణాకల్యాణరేఖాఙ్కిత!।
మోదన్తే భవదుత్సవప్రవిచలత్సంగీత గోష్ఠీముఖా
త్పీత్వా కర్ణపుటైః స్వభావమధురం గానామృతం సజ్జనాః॥

2. శ్లో॥ నాథ! త్వత్కుటిలాలకేషు పలితం కస్మాదభూ ద్యౌవనే?
నిత్యం రక్తమపి త్వదీయ మభవచ్చిత్తం విశుద్ధం కుతః?।
ఇత్థం త్వద్రజతోత్సవాన్నిజగృహం ప్రాప్తః ప్రియో భార్యయా
పృష్టో వక్తి విశుద్ధిహేతు మమృతస్నానం త్వదీయోత్సవే॥

3. శ్లో॥ బిస్మిల్లాహ్వయ వేణునాద నిపుణ ప్రద్యోతవంశధ్వనిం
సంగీతాలయ రాజకీర్తి రమణీ కల్యాణ తూర్యధ్వనిమ్।
శ్రుత్వా త్వద్రజతోత్సవే సురగురుః పట్టాభిషేకోత్సవం
శంకల్ప్యైవ రభతే కరీన్ద్రనృపతే। స్వర్గానుకారారోపణమ్॥

4. శ్లో॥ నాదోఽయం మధురః కుతః ప్రభవతి త్వన్మండలాత్! బర్హిణాః
కింకూజన్త్యథ కోకిలాః? శరదృతుః కింగీయతే భూతలే
హాహాః? సుస్వరకల్పనేన కలయే తస్యై దృశీం చాతురీ
మిత్యేవం విమృశన్తి గాయకమణే ర్వైద్యస్య గానం సురాః॥

5. శ్లో॥ రాజేన్ద్ర ర్విజయాహ్వయో గజపతి ర్వీణామృదఙ్గోద్భవ
క్వాణాకర్ణనకౌతుకాగతఫణీ న్ద్రైస్స్ఫుటోద్దీపితైః।
మాణిక్యద్యుతిదీపకై ర్విరచితం మాఙ్గల్యనీరాజనం
ప్రాప్తస్సద్రజతోత్సవే విజయతాం సంగీతవిద్యాగృహే॥

విజయనగరమ్,
విజయరామ గానకళాశాలా,
20-11-1945.

ఇతి
న్యాయవిద్యాప్రవీణ, వాదపల్లి శేషావతారః,
విజయనగరమహారాజ సంస్కృత కళాశాలాపండితః.

తరువాత ఈ క్రింది పద్యములు చదువబడినవి.

# శ్రీ విజయరామ గానకళాశాల

## ర జ తో త్స వ ము

౧

శ్రీలం జెన్నువహించి, బంధురకళా శ్రేణీల సద్గేహమై
వాలాయమ్మగ పూసపాటికులభూపాలావతంసోన్నత
శ్రీలీలాసువిలాసమై నిరతముఙ్ జెల్వొందు భాగ్యావళీ
మూలంబై విజయాఖ్యపట్టణము తా భూమీసతీభూషమై॥

౨

అన్నివిద్యలు నచ్చోట నలరియుంట, నామమేర్పడె విద్యల నగరమంచు
దానిసరిబోలు నగరంబు లేనికతన, విజయనగరమ్మటంచును వినుతికెక్కె॥

౩

ఆ నగరమ్ములో ఘనకళాలయముల్గలవందు నొక్కటై
గానకళాలయమ్ము బహు గాయకరాజ విరాజమానమై
తా నుతిగాంచునట్టిపురి ధర్మగుణాంచిత చిత్తులౌచు నే
మానితపూసపాటికులజ మానవనాథులు రక్షసల్పరే॥

౪

ఈశులు, సర్వోత్తముల ధనేశులు భాగ్యమునందు సర్గలో
కేశులు వైభవమ్మున, దినేశులు తేజమునందు, రామభూ
మీశులు పాలనమ్మున, రతీశులు రూపున పూసపాటి ధా
త్రీశులు నాటినేటి మనుజేశులమించిరి దీవిశేషులై॥

౫

ఇట్టి భూపాలచన్ద్రులైనట్టి విభుల, బట్టి వర్ధిల్లుచున్నట్టి పాలవెల్లి
ఘనతశోభిల్లు గాయక కల్పవల్లి, రమ్యసంగీతపాఠశాలామతల్లి॥

౬

సీతారామకృపాకటాక్షలహరీ సిక్తాంగుడై, భక్తలో
కాతీతంబగు ప్రజ్ఞగాంచి, సతముఙ్ ద్యాగయ్య గానామృత
స్రావోద్భూతకృతుల్ రచించి, చనడే ? రాబోదు మోక్షంబు, సం
గీతజ్ఞానవిహీనమానసులకే కించిత్తటంచుఙ్ భువిన్॥

౭

"గానమునంటి విద్య మఱి గానము గానము ముజ్జగంబులం
దేనియు" నంచు బల్కునుడి యిన్నిహి సత్యము కాదె? సత్కళా
ధ్యానముఁజేసి, తానము నిదానముగా పచరించి, గాయకుల్
గానకళావిశేషములు కొలల నొప్పగ జూపుచుండుటన్॥

౮

జేలకుమించి నీదరికి జేరను వచ్చెదు బాలబాలికా
జాలముగాంచి, గీతరససాగరలోల విశాలవీచికా
డోలికలందునూపుము కడుంగను దేల్చవె? గానసత్కళా
శాలలో? నిన్నుతింపగవశంబె? నగారికి బన్నగారికిన్॥

౯

ఓజవరిగ్ర్వనీదురజలోత్సవకాలమునన్మనోజ్ఞ వి
భ్రాజితమూర్తియై నిలచి రంజిలజేసి మహోత్సవంబిదే
రాజవతంసుడీ విజయరామనృపాలుడు గాన, సద్యశో
రాజిచిరాయురున్నతుల రాజిలు, గానసుధాతరంగిణీ॥

ఇట్లు
సాహిత్యవిద్యాప్రవీణ & భాషాప్రవీణ
అడ్డంకి వేంకటరంగాచార్యులు,
మ్యూనిసిపల్ మిడిల్ స్కూల్, తెలుగుపండితుండు.

విజయనగరం
19-11-1915.

పిమ్మట ఉర్లాంనుండి యేతెంచిన శ్రీ బంకుపల్లి సింహాచలం భాగవతారుగారు ఉపన్యసించుటకు అధ్యక్షు లనుమతినొసంగిరి :—

సభాధ్యక్షా! సభ్యవరులారా!

"వినువారు శ్రద్ధాళువులై వినకున్నప్పటిలో ఎంత మంచిగానమునకైనను రంజనసందర్భము ఉదయింపజేసేదు." అను సందర్భమును ఉపన్యసింపబూని పిమ్మట సంగీతస్వరావళి ధ్వనులు బ్రహ్మముఖతః వచ్చినట్లా - ప్రకృతిపరమైన ఆయాజంతువుల యొక్కయు పక్షులయొక్కయు ధ్వన్యనుకరణమువల్ల నేర్పడినవా యను ఆశంకను ఎత్తి బ్రహ్మ ఈధ్వనులను గల్పించినవాడు కాడనియును జంతుపక్షిరుతానుకరణములే స్వరావళికి మూలభూతములై యుండుననియు సమాధాన మిచ్చుచు ఉపన్యాసకుఁ డుపన్యసించెను. సినిమాగీతికలలోను - రేడియో, గ్రామోఫోను పాటలలోను అపారమాధుర్య

మును రంజకసందర్భమును ఉన్నదనెను. పామరజనావళి వాటినే ఎక్కువగా ఆదరించి ఆమోదము చూపుటకు అందలి రంజనసందర్భము తప్ప మరేట్టి కారణమును లేదనెను.

''ప్రయోజన మనుద్దిశ్య
నమందోఽపి ప్రవర్తతే.''

అన్నారు పెద్దలు. అందఱు విషం త్రాగమంటే త్రాగేవారుంటారా అనిచెప్పి నాటకాలమీద జనానురక్తికి అందలి సహజాకర్షణమే కారణమని ఉపన్యసించిరి. అటు తరువాత చిత్తసంయమనము - చిత్తవృత్తినిరోధమును గూర్చి చాల పల్కులు పల్కిరి.

''తత్ ప్రతిషేధార్థం
ఏకతత్వాభ్యాసః.''

అని సూత్రములను పఠించిరి. ఓఘం-విలంబితం-ద్రుతం-మధ్యం అన్నారు.

తత్వమోఘః లయఃక్రమాత్ అని మరల ఇంకొక సూత్రం పఠించినారు. దేశంలో లక్షలాది దుబారాచేసి సినీమాస్టారాడియాలకు ఫిల్ములను తీయించుటకు ప్రయత్నించడం ఎదుర్కోదగ్గపని అని గట్టిగా నొక్కి వక్కాణించినారు. ఆడబ్బుతో సంగీతాది విద్యలను వృద్ధిపరిపించితే ఎంతో బాగుండేదన్నారు. గురుకుల - వాసంచేసి సంగీతవిద్య నభ్యసించినవారికె ఆదరాభిమానములు ధనాఢ్యులు ఎక్కువగా చూపాలన్నారు. విద్యార్థులు సంగీత గురుకులంలో ఉంచబడాలన్నారు. అలాగైతేనే సంగీతవిద్య వర్ధిల్లగల దన్నారు. ఆదర్శమనేది ఉంటే మానవుడు ఉత్తముడు కాగలడు - పరమావధిని చేరగలడన్నారు. సంగీతవిద్యను సాధించి క్రమసాధికలో గాయకులు బ్రహ్మైక్యము పొందగల రన్నారు. ఉపన్యాసమునకు ఉపక్రమోపసంహారాది గుణబాహుళ్యము లోపించినందువల్ల సభ్యాకర్షణ తక్కువైనను శంభోరాగాత్రములో పకరకాల మాటలు వినిపింపబడు చున్నందున ఈ యుపన్యాసము సమాదృతముగా సభ్యవరుల చెవులకెక్కెను. అంతట

(చప్పట్లు)

శ్రీ కష్టా జగన్నాథదాసుగారు:—

'''వివాహం ఐపోయింది - నాగవల్లి''-అని 2 నిమేషాలు ఊరకున్నాడ్రి. ''నాకు ఈనాగవల్లి వేళలో అవకాశము లభించినది గనుక కృతార్థుడను. సంగీతకళాశాల ఉద్భవింపక పూర్వమే నేను నారాయణదాసుగారి శిష్యుణ్ని. సంగీతగ్రంథం వ్రాసేను. దాన్ని గురించి చెప్పడమునకు వ్యవధిచాలదని విరమించితిని''-అన్నారు. సంగీత సామవేదజనిత మన్నారు. పూర్వభాణీలో పద్యాలు చదవడం ఇట్లుండు నన్నట్లు అటుతరువాత శ్రీ కష్టా జగన్నాథదాసుగారిచే ఈక్రింది పద్యములు పఠింపబడినవి:—

సీ॥ ఏకశాకవితండు లోకోపకారియై నౌకాచరిత్ర మున్నలిరచించె
నేదయాపరుడు ప్రహ్లాదభక్త విజయమను ప్రబంధమొనర్చి వినుతికెక్కె

నేమహాత్ముడు రామనామాంకితం బగు వివిధకృతుల్ జేసి భువినినిలిపె
నేదయాశాలి నానానూన గాన తానానుపమాన విజ్ఞానియయ్యె

గీ॥ ఏమణనేయణే వెంకటరమణ భాగ,వతగృహంబున బఠనిరూపిత సురూపు
డయ్యెనాతని త్యాగరాజార్యవర్యు, ధైర్యవిజితా మరాహార్యుదలతు నెపుడు.

## శ్రీనారాయణదాసగురు స్తుతి

సీ॥ జాకాలిపైడి పెండారమ్ము గడియింప, దార్ఢ్యమ్ముగల హరిదాసుడెవడు
చిరుగంటకడియమ్ము చేతికై సేతగాబడసిన గాన విద్వాంసుడెవడు
హరికథావృత్తిలో హస్తిరాజము నెక్కి సంచరించిన యశశ్శాలియెవడు
అహమస్మియని భాషలైదింట కథసెప్ప దార్ఢ్యముగల హరిదాసుడెవడు

గీ॥ సరసమండిత రాజన్యసభలనెల్ల మెప్పువడసిన నీబోటి మేటియెవడు
గానసభలందునిక గొప్పగానుతింప దప్పకాదోయి కీర్తులు దాగవోయి

## శ్రీ ద్వారం వెంకటస్వామి నాయుడిగారి స్తుతి

సకల పురాణముల్ నిగమసారము లార్షసభాంతరంబునక
ఒక తరి తెల్పినూతుడ యనూనముదంబును జెందలేక
గాయకులకు సామనైగమ రహస్యమునేడు ఫిడేలుద్వారగా
ప్రకటనజేయ పుట్టెను సుభావుడు వెంకటస్వామి పేరునన్.

ఈపద్యాలు పఠించినారు-తమకును శ్రీ వేంకటస్వామిగారికిని చిరకాలమునుండి-ఉండుకున్న పరిచయము సభవారికి నివేదించిరి. అప్పటప్పట 4-5 సంవత్సరాల క్రిందటి దాక ఈ సంగీతకళాశాలలో సంగీతపు కచ్చేరీలుచేసే అవకాశము తమకు లభించుచుండే దనిన్ని అట్టిది తొలంగిపోయినదనిన్ని చెప్పి విరమించిరి:—

తరువాత శ్రీ మంగిపూడి రామలింగేశ్వరశాస్త్రిగారు "శంభో" అని ప్రారంభించి గానయుక్తముగా దైవస్తుతి నొనర్చి ఆంగ్లప్రకటనములలో చేర్చఁబడిన ఉపన్యాసమును జదివి వినిపించిరి.

మూఁడవదినము మధ్యాహ్నము కూడ ఎప్పటివలెనే సభామందిరము తండోపతండములుగా వచ్చిన జనముతో మిక్కిలి కోలాహలముగాఁ జూపట్టుచుండెను. ఈపూట సంగీతకళాశాలయొక్క ప్రిన్సిపాలుగానున్న శ్రీ ద్వారం వేంకటస్వామిగారు ఆ జన సమూహ మందఱియొక్క దృష్టిలోనుండిరి. ఆయనయొక్క వయొలిన్ కచ్చేరి జరుగగల దివసమని తెలిసి పౌరజనములో సంగీతాభినివేశమున్న ప్రతివారు వచ్చుటచే ఇసుకవేసినను రాలనంతజనము లెక్కకు మిక్కిలియై చేరిరి. ఆయన Make-up పద్ధతిలో తయారై

వచ్చిరో యేమో 25 ఏండ్ల పెండ్లికొమకునట్లు సందన్యసీయుడుగానుండి శిష్యవర్గము వెంటనంటిరా సభామందిరమున కేతెంచుటయు-దిష్టితగిలి యేమికీడగునో అని భయపడ దగినంతగా అందఱిదృష్టి నాకర్షించిన వాఁడయ్యెను. తరువాత సభాకార్యక్రమ మారంభ మైనది. శిల్వరుజూబిలీ కార్యనిర్వాహకవర్గములో నొకరుగానున్న శ్రీ డాక్టరు వై. వి. రమణమూర్తిగారంతట సభావేదిక కేతెంచి దండకవిలె యంతటి కాకితములకట్ట - అది సభాదిగ్విజయముకోరి దేశ దేశాంతరస్థులుగానుండి పంపిన సందేశముల గుట్టలోనుండి కొన్ని కాకితములనేర్చి సభవారికి నివేదింప నారంభించిరి. అందునుండి చదివినవాసిలో గుత్తితోటప్ప ఎవాడ్డు అన్నపేరు బాగుగా సభవారిచే గుర్తింపఁబడినది. చదివితే ముఖ్యమైనవి - మహోన్నతపురుషాగ్రణు లెందఱివో 50 మెస్సేజస్ అంబనా చదువఁదగి ఉంటుందని శ్రీ రమణమూర్తిగారు సెలవిచ్చిరి. ఉదాహరణముగా నోరి నాగభూషణం గారి అభినందనపద్ధతి తెలుఁగులో అత్యంతరమ్యముగానున్నందున దానిని పూర్తిగాఁ జదివి వినిపించిరి. ఇంతలో జనసమూహము క్రిక్కిఱిసి - త్రోపులాట ప్రారంభమైనందున మెస్సేజస్ ఆపవలసివచ్చినది. ఒక్కక్షణములో ఆజనము తమంతటఁ దామే సముదాయించుకొని సద్దణఁగిరి. ఆ వెంటనే శ్రీ ఎన్. ఆర్. రఘునాథాచారిగారు ఎం. ఏ. లేచి పోటీపరీక్షలలో నెగ్గినవారికి బహుమతులందఁజేయుట - ఇఁకమీఁదటి కార్యక్రమమని సభవారికి నివేదించిరి.

శ్రీమతి లీలా రామకృష్ణ (ఎస్టేటు కలక్టరువారు శ్రీ. సి. ఏ. రామకృష్ణ పతి) పోటీపరీక్షలలో నెగ్గినవారికి ఒక్కొక్కరికిగా బహుమతు లందఁజేయ నారంభించిరి. శ్రీరఘునాథాచారిగారు నెగ్గిన వారిపేరులు వివరించుచు వారిని వేదిక కడకు ఆహ్వానించుచుండిరి. ఈ బహుమతిలందీన వారిపేరులు ఇందలి అనుబంధమునఁ జేర్పఁబడినవి. **Vide Appendix.**

తరువాత సభాధ్యక్షులు సభోప సంహార-ఉపన్యాసమును జేయుటకులేచి నిలువఁబడిరి. ఆంగ్లమునందు వారీక్రింది యభిప్రాయములను దేటతెల్ల మొనరించిరి.

సభ్యవరులారా! ఇంతటితో సభను ముగించుసమయ మాసన్నమైనది. నే నింక విస్తరించి చెప్పఁదలఁచిన దేమియులేదు. సభ దిగ్విజయమైన పరిసమాప్తి నందినది. ఇందులకు ముఖ్యకారకులు శ్రీమహారాజావారు-వారికి వంశానుగతముగా కలిగియున్న విద్యాభిమానమే ఈ సభావిజయమునకుఁ గారణభూతము. తరువాత శ్రీ ద్వారం వేంకటస్వామి నాయడుగారి సౌహార్దాయత్తము. ఇది పురాతనమైన పెద్దనగరరాజము-వివేకనిధులకు వివిధ కళోపాసకులకు చిరకాలమునుండి యిది నిలయమని పేరు కెక్కియున్నది. ఇక్కడ స్థాపితమైన మ్యూజిక్కు ఎకాడమీసంస్థ ఒక్క ఈ నగరమునకేగాక ఆంధ్రావని కంతటికిని ఉపకారకమై వర్ధిల్లఁదగినది. శ్రీమదానంద గజపతీంద్రుని యుదంతము నెఱింగిన ప్రతివారికిని విజయనగరము అనుపేరు విన్నంతన ఒడలు పులకరించును.

ఇట్టిచోట కళలు వర్ధిల్లజేయుటకు సహజసంపత్తి ఉండుననుకొనుట యచ్చెరముకాదు. పోటీపరీక్షలలో నెగ్గినవారి చాకచక్యము మెచ్చఁదగినదిగానున్నది. వారికి నా ఆశీస్సులు-మీ కెల్లరికిని నాకృతజ్ఞతాభినందనములు. శ్రీ వేంకటస్వామి నాయఁడుగారి మాటకు ఎదురు చెప్పలేనివాఁడను. గనుక మీ యందఱిని ఈ రీతిగా సందర్శించు భాగ్యమేర్పడినందుల కెంతయేని సంతోషమందుచున్నాఁడను.

పిమ్మట శ్రీ రఘునాథాచారిగారు పరిసమాప్త కృతజ్ఞవాదపద్ధతిలో ఉపన్యసించిరి. ఈ కార్యభారము మేము చేపట్టి ధైర్యము పూనినందులకు సభ జయప్రదముగా ముగిసిన ఆనందము పొందువారమైనాము-ఈ విజయకారణముపేరుచెప్పి శ్రీ శ్రీ శ్రీ మహారాజావారిని మేము ముందుగా ప్రశంసింపఁదగియున్నది. కామాప్రభువులగు శ్రీప్రతాపశింగువారివంటి విద్యావయోవృద్ధులయిన మహారాజ బంధువులు ఈ సభకేతెంచి ఉత్సాహము గొల్పినందులకు వారికిని అభినందనములు. శ్రీకుమారిక అలకరాజేశ్వరివారు భూరి విరాళము నొసంగినందులకును వారికిని మాకమిటీవారు అభినందనము లందిచ్చుచున్నారు. క్షత్రియవర్యులలో గోపాలపురం ప్రొప్రయిటరు శ్రీసూర్యనారాయణేశ్వర జోగీ జగన్నాథ రాజుగారు-డెంకాడ వాస్తవ్యులు శ్రీ పూసపాటి సీతారామచంద్రరాజుగారు పెక్కువిధముల ఈ కార్యము జయప్రదమగునట్టి యేర్పాటులొనర్చి భూరి విరాళము లందిచ్చిన మహాశయులు; ఎస్టేటు కలక్టరుగారు, విజయనగరం సబ్ కలెక్టరు శ్రీబసవరాజుపంతులుగారు ఇట్టివారెల్లరును మాకృతజ్ఞతకుఁ బాత్రులు. తమ తమ కారులు ఇచ్చి తోడ్పడినవారికి అభినందనలు-అధ్యక్షులకు బంధువర్గములోని వారైన శ్రీ కానుకుర్తి కృష్ణరావు పంతులుగారికి అభినందనలు. శ్రీరామకృష్ణన్‌గారు కంటికి రెప్పవలె మా యెల్లకార్యములకు చేయూఁతనొసంగి దైవమట్లు తోడ్పడిరి. అందులకు వారికి అనేకాభివందనములు. ఆ పిదప సంగీతకళానిధి శ్రీద్వారం వేంకటస్వామి నాయఁడుగారి వయొలిన్ తనికచ్చేరి జరిగినది. వీరిప్రక్కన మార్దంగికాగ్రణి కల్పాతిరామనాథన్.

## ఉ ప సం హృ తి

ఇట్లు ఈ మహాసమావేశము మూఁడుదినాలు జరిగి ముగిసినది. సాముదాయికముగా చెప్పకొవలసి వచ్చుటలో సభ ముగియునప్పుడు చెప్పఁదగిన విశేషములలో ఓట్ ఆఫ్ థ్యాంక్సుపేర ఇవ్వఁబడిన ఉపన్యాసము-అది సభ్యశ్రేణిలో హాస్యరసమును వెల్లి విరియించినది. ఇమ్మహాసభ కరుదెంచిన వారెవ్వరికిని భోజనసంతర్పణలన్నవి లేనేలేవుగాని మహోదారమైన - పాండిత్య సముదర్కమైన - ఆనందజనకమైన సంగీసంతర్పణ లెన్నెని కలవు. "స్పర్ధయావర్ధతే విద్యా" యన్నట్లుగా ఎందఱో విద్యార్థులును - ఒకరికంటె నొకరు కావలెనని పోటీపరీక్షలం దగ్రగణ్యుల మగుదుమని ఉత్సాహంపు పెంపున సాధకించి వచ్చినవారు - రెండుదినాలుగా వివిధములగు జంత్రగాత్రపు సంగీత ప్రదర్శనములు జరుపు

టలో విననైన సంగీతమొకవంక ఉపాహార సాద్యస్యములయి శ్రోతలకు హాయి నొడగూర్చినవి. ఆపైన ఒకదానిని మించి ఇంకొకటి యున్నట్లుదిగా మూడుదినాలు మూడు సంగీత కచ్చేరీలు మహావిద్వాంసులచే జరుపఁబడినవి. ఈ మూటినిబట్టి – "ఇఁక నీజన్మమున నిట్టి గాయకసమ్మేళనమునం దానందించుట సుసాధ్యమా?" యనిపించునట్లు ఎల్లరికిని సంగీతసంతృప్తి లభించినది.

౧. అందు మొదటిరోజున హిందూస్థానీ భాణిలో గాయకాగ్రణిగాఁ బేర్వడసిన శ్రీ ఉస్తాద్ బిస్మిల్లాఖానునిగానము-అతఁడు చేపట్టినది ముఖవాద్యము (Wind instrument) సుషిరములలో మిన్న-ఆరోజునచేరిన ప్రజ-అంతయింతఅని వివరించుటకు వలనుపడలేదు. జరిగినది సంగీత కచ్చేరియేగాని "ఔ-అది-సంగీతామృతమంథనము" అని నాయుల్లేఖనము.

౨. ఇఁక ఆమరుచటిదినమున ఎట్టి విద్వాంసుని కచ్చేరి జరిగినను-రక్తికట్టుట అసంభవమేయని విద్వజ్జనానుభవైకవాక్య మేర్పడినది. ఐతే కర్నాటకభాణిలో దాక్షిణాత్యగాయకాగ్రణి శ్రీచెంబై వైద్యనాథ భాగవతారుగారి గాత్రసంగీతపుకచ్చేరి-అది మరి సంగీతాంబుధిలో ఏయే తెఱంగుల ఎన్నిరత్న విశేషము లుండునో ఆయన్నిటిని బైల్వాఱచునట్టినైపుణ్య మమరిన గాయకాగ్రణిచే జరుపఁబడినది. "సంగీతమునుకువల" నతఁడు కర్ణాటకగానవారాశిలో నెంత నిపుణముగానో ప్రయోగించి-మతి యొక్కొక్క మాఱు ఒక్కొక్కరకపు వలవిసరు-అనుకు-ఎడ-తుండె-కొండె-మకరి-దాటుసు – సన్న – ఇట్టిశ్రుతి-నాద-స్వర-తాన-మూర్ఛనా-గమక-విభాషేత్యాదికోమాసిక పద్ధతులలో విసరి విసరి-శ్రుతిమౌక్తికరాసులా మంజులాలాప ప్రవాళజాలములా ఆవెల్లి విరియునవి యనునట్లు ప్రదర్శనమిచ్చెను. ఈ నాడుగూడిన జనముకూడ నేల యీనినదా యనినట్లే.

3. రెండుదినములు-రెండుగ పూర్వపశ్చిమాబ్ధి మంథనము లాయనఁదగిన పరిస్థితి ఉండఁగా "ఉత్తరహిందూస్థానీ భాణిలో అగ్రగణ్యము వింటిమి! దాక్షిణాత్యముగానున్న కర్ణాటకభాణిలోను అగ్రగామిని వింటిమి. మురళీనినాద సంభృతంబైన గానమును విని సుశారీరగాత్ర ఫక్కికా సంవాహికలను వినియున్న మనకు-స్థానికుఁడుగా-అతి పరిచయదోషంబున్న శ్రీద్వారం వేంకటస్వామి నాయఁడుగారి వాయులీనపు కచ్చేరిని ఈ వెంటనే విను రో జేర్పడినదీ." అని సదస్యులు తండోపతండములుగా చేరిరి. వాయులీన ధ్వానము-కచ్చేరిస్థలము-పెండాలు-సూక్ష్మధ్వని వినఁబడు టెట్లు? అపారజన పారావారము- "ఏమెడ నెట్టుఁడయిన సమకాలమువారలు మెచ్చరేకదా!" అని సభికులలో గుసగుస పద్దెముల చదువుటకూడ లేకపోలేదు. ఖండఖండాతర కీర్తిగల్గిన కలియుగభీముడైన కీర్తనీయుడు-కోడి రామమూర్తి స్థానికుడగుటవలనఁగాదె అతని ప్రదర్శమునకు విజయనగరమున వన్నెయువాసియు రాలేదని ఉపమించునొకఁడు-హరికథా పితామహుడైన పంచభాషి-ఇతరత్ర ఏనుఁగుమీఁద అంబారీయెక్కిన నారాయణదాసు స్థానికుఁ

డగుటచేతనే సుమీ? అతఁడు గజ్జెకట్టినప్పుడు నూటపదాఱులకు మతివాల్గు కలిపి సమ్మానము జరిగినది అను నింకొకఁడు ఈరీతి వితండవితర్కములు వెల్లివిరిసి తుదకు సభకు విజయనగరములోని ఆబాలగోపాలము ఈసంగీతము విన నేతెంచిన వారైరి-సభ క్రిక్కిరిసిపోవుటకు మానవోపాదులందు Tresspass చేయుపద్ధతులుండునో అన్నిటిని అసదస్యులుచేసినవే తీఱె-ఐనను శ్రీ ద్వారం వేంకటస్వామి గాయకాగ్రేసరుఁడు వాయులీనమును చేఁబూని ఒక్కసారి కమాను విసరఁగానె అది సభవారిపైని సమ్మోహనాస్త్రమైనది. ఆయనగానము మోహినీజనకసందర్భ మొదవించినది-ధ్వని సంచారస్థానము లా వాయులీన తంత్రులమీఁద జానెడు రమారమీ-అన్ని వేలుగా నాదవిభేద ప్రదర్శనములెట్లు సాధ్యపడెనో! కిక్కురుమనకుండ అన్ని వేల జనము సద్దణఁగియుండుటకెట్లు సాధ్యమాయెనో అది ఆవేఁడుగొండల సామికే యెఱుక. ఐనను తానే సంగీతరత్నాకరపరావతార మనఁదగిన వైష్ణవశక్తి యమరినవాఁడీ గాయకాగ్రణియని సదస్యులెల్లరు స్తబ్ధతాపరవశులైరి- "ఇంటను గెలిచినవానికి రచ్చను గెలుపు" అను నానుడి-ఈ గాయకాగ్రణిపట్ల సమన్వయమైనది.

"ఔరా! వింత!!
కళింగరాడ్విజయరామాధీశు
సంగీత శాలారాజత్
రజతోత్సవామిత జనాహ్లాదంబు—

మిన్ముట్టె—
విస్ఫారద్దైవతథాస్తుభావికలుగ౯—
సంగీత రత్నస్ఫురత్

ద్వారం వేంకటస్వామి
వాయులీను విద్యానాదచైతన్యత౯—
ఓం — సహనా వవతు—
సహనౌభునక్తు

సహవీర్యం కరవావహై
తేజస్వినా వధీతమస్తు
మావిద్విషావహై
ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః—"

—నాట్యాచార్య జగన్నాథశర్మచే ఇది కార్యనివేదిక.



SRI D. JAGANNADHA ŚARMA

PRINTED A[illegible]
THE B. N. K. PR[illegible]
MADRAS-1